ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఏప్రిల్ 13, 2008

కథా నిలయం
16/4/08
శ్రీకాకుళం

బండిరా..పొగ బండిరా...

చుక్ చుక్ బండి

హ్యాపీ బర్త్‌డే

(2008 ఏప్రిల్-13 నుంచి 2008 ఏప్రిల్-19 వరకు)

ఆర్. వినయ్‌బాబు
3సం॥, ఏప్రిల్-13
అచ్చియ్యమ్మ-రమణ
మాకవరపాలెం-విశాఖపట్నం

వి. సాయిచందర్‌సాగర్
2సం॥, ఏప్రిల్-18
లలిత-శ్రీశైలం సాగర్
యూసఫ్‌పేట-మెదక్



యం. అనిరుధ్ దధీసాగర్
4సం॥, ఏప్రిల్-13
సుష్మ-కరుణాకర్
తాండూర్-రంగారెడ్డి



ఎస్. ప్రసన్న తేజ
4సం॥, ఏప్రిల్-13
రమాదేవి-లక్ష్మీరాజేష్
గుండుగొలను-ప॥గో

ఇర్ఫాన్
2సం॥, ఏప్రిల్-2006
ఫాతిమాభాను-మైనుద్దీన్
అమరచింత-మ॥నగర్

ఎస్. అభిలాష్
3సం॥, ఏప్రిల్-11
మాధవి-సాయి
మామిళ్లగూడెం-ఖమ్మం

ఆర్. మున్న
1సం॥, ఏప్రిల్-2007
నాగరాణి-వెంకటేష్
రామంతపూర్-హైదరాబాద్

వి. సిద్దార్థ
5సం॥, ఏప్రిల్-17
సరిత-సీతారాములు
డోర్నకల్-వరంగల్

జె. గీతాశ్రీ
ఏప్రిల్
సామ్రాజ్యం-సత్యనారాయణ
సత్తుపల్లి-ఖమ్మం

డి. ధిపేష్‌కుమార్
ఏప్రిల్
వగ్మిల-భాస్కర్
విశాఖపట్నం

ఎం. స్ఫూర్తి సారధి
1సం॥, ఏప్రిల్-2007
లలిత-గోపాల్
దగడపల్లి-మ॥నగర్

జిథి. తేజశ్విని
4సం॥, ఏప్రిల్-2004
పుష్ప-చంద్రమౌళి
నూతనకల్లు-నల్లగొండ

ఎం. దుర్గాగణేష్
ఏప్రిల్-16
దేవికారాణి-సీతారాం
పత్తిపురం-ప॥గో

టి. క్రాస్టో
1సం॥, ఏప్రిల్-2007
ఎస్తెరా-రాంచందర్
అడ్డగుట్ట, సికింద్రాబాద్

తేజశ్విని
భానుమతి-పైడిబాబు
విజయనగరం

కె. భానుప్రకాష్
3సం॥, ఏప్రిల్-2005
సుభద్ర-హుసేన్
పెద్దతుంబళం-కర్నూలు

కథా నిలయం

రచయితకు సామాజిక బాధ్యత వుండాలి

మన అతిథి

పేరు : మహెజబీన్

పుట్టినతేది : 1961, మార్చి 30

జన్మస్థలం : నెల్లూరు

విద్య : ఎం.ఎ (సోషల్ వర్క్), లా

వృత్తి : లాయర్ (హైకోర్టు)

ప్రవృత్తి : రచన

ప్రచురణలు : ఆకురాలు కాలం (కవిత్వం)

పురస్కారాలు,గుర్తింపు: 1) రాజీవ్ గాంధీ జాతీయ అవార్డు- 2007 (పిల్లల హక్కుల కోసం చేసిన కృషికి గుర్తింపుగా ఇవ్వబడింది) 2) తెలుగు పాఠ్యపుస్తకం 10వ తరగతిలో 'స్ట్రీట్ చిల్డ్రన్' కవిత చోటుచేసుకుంది. 3) 2007- ఉగాది పురస్కారం (రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో) 4) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం-2006 కవిత్వానికి అవార్డు 5) జ్యోత్స్న కళాపీఠం అవార్డు- 2004 6) రమణ- సుమనశ్రీ అవార్డు 7) అమెరికాలో అంతర్జాతీయ స్త్రీల సదస్సులో పాల్గొనడం జరిగింది.

ఇష్టపడే అంశం: నిజాయితీ, నిరాడంబరత

ఇష్టపడనిది : పొలిటిక్స్

జీవితాశయం: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పని చేయడం

పిల్లలకు హక్కులు ఉంటాయని మనం ఎప్పుడూ అనుకోము. 'హక్కు' అనే మాట పెద్దవాళ్లకు సంబంధించినదని అనుకుంటాం. పిల్లల్ని సురక్షితమైన వాతావరణంలో పెంచాలి. ఒక రచయిత్రిగా ముఖ్యంగా బాల్యం గురించి నేను ఆందోళన పడుతున్నాను. 'చైల్డ్ లేబర్ లా' పటిష్టంగా అమలు జరిగేట్లు చూడటం మన అందరి కర్తవ్యం. అలాగే రచయితకు సామాజిక బాధ్యత ఉండాలని బలంగా నమ్ముతాను. మానవ హక్కుల ఉల్లంఘన పట్ల విచారం కలుగుతుంది. ఫెమినిజాన్ని మన దేశ పరిస్థితులకు అన్వయించుకోవాలి. బాల కార్మికులు, స్త్రీల పట్ల వివక్ష, స్త్రీల మీద జరిగే హింస... సమాజంలోని సమస్యలను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	5
సీరియల్	...	8
సినిమా	...	10
మనసా... తెలుసా	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18

ఇంకా...

చూద్దామా ... 4

హిల్‌స్టేషన్లలో డార్లింగ్ డార్జిలింగ్

సమ్‌థింగ్ స్పెషల్ ... 3

సరదా సరదా సమ్మర్ క్యాంపులు

లాహిరి లాహిరిలో	...	20
విజ్ఞాన వీచిక	...	22
రుచి	...	23
కొత్త పుస్తకాలు	...	24

మంచిపుస్తకం ...6

అభాగ్య బాలుని అపురూప ప్రపంచం...



మైమరచిపోయాం

మార్చి చివరి ఆదివారం స్నేహ సంచికలో 'అట్టమీది కథ'గా డా॥ విజయ్ అందించిన కళ్లు... ప్రపంచానికి వాకిళ్లు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. 20/20 అంటే సాధారణ చూపు స్పష్టతను వివరించే పదం అని తెలుసుకున్నాం. 'విజ్ఞాన వీచిక' ద్వారా సైన్స్ సృజనకు మారు పేరుగా నిలిచిన 'ఆర్థర్ క్లార్క్' గురించి తెలుసుకుని స్ఫూర్తి చెందాము. "ఆహా ఏమి కేశ సంపద!"లో చూసి 'ఔరా ఏమి ఈ కేశ సంపద లావణ్యం' అనుకున్నాం. "చూద్దామా"లో 'నైనిటాల్' ప్రాంత విశేషాలు చదివి మైమరచిపోయాం. కార్టూన్ల కన్నా ఈ వారం "నవ్వుల్-పువ్వుల్" ఫీచరే ఎక్కువగా ఆకట్టుకుంది. "సినిమా కబుర్లు" ద్వారా 'గమ్యం' చిత్ర విశేషాల్ని దర్శకుడు 'క్రిష్' ద్వారా.. మరింత వివరంగా గ్రహించగలిగాం. 'బాల నేస్తాలు'లో 'కనిపించాయా' అంశంలో చెట్టు... ఎగురుతున్న పక్షులకు తోడు రెండు జంతువుల చిత్రాలు చూసి ఎంతో ఆనందించాము. చాలా చక్కగా అందించిన 'అమ్మవారి సంబరం' కథ రాసిన 'శైలి'కి మా అభినందన మందారాలు. 'ఆరోగ్యం' శీర్షికలో డాక్టర్ జానకి అందించిన వివరాల్ని, అమ్మాయిలు చదివి అవగాహన చేసుకోవాలి.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం టౌన్.

అందరూ చదవవలసిన పుస్తకం

'కళ్లు ప్రపంచానికి వాకిళ్లు' వ్యాసం విజ్ఞాన దాయకమైనది. కళ్లను జాగ్రత్తగా పరిరక్షించుకోవలసిన ఆవశ్యకతను వివరించింది. ఎంహెచ్ రచన 'ఆంధ్ర ప్రదేశ్‌లో అరుణపతాక' పుస్తకంపై సమీక్ష బాగుంది. ఉద్యమకారులే కాక అందరూ చదవ తగిన పుస్తకం. సైన్సు సృజనకు మారు పేరు, సైన్స్ రచయిత ఆర్థర్ క్లార్క్ గురించిన వ్యాసం, ఆరోగ్య వ్యాసం బాగుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆదివారం అనుబంధం ఒక సైన్సు పుస్తకం.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

కళ్ళ గురించి చక్కని వ్యాసం

సర్వేంద్రియాలలో కెల్ల అత్యంత ముఖ్యమైన కంటికి ఉన్న ప్రత్యేకతలను గురించి మార్చి 30న ఆదివారం స్నేహ సంచికలో తెలుసుకున్నాం. కెమెరాలా పని చేసే కన్ను పనితీరును గురించీ, కంటి రక్షణకు తీసుకోవాల్సిన ఆహార నియమాలను గురించి, కళ్లకు వచ్చే వివిధ వ్యాధులను గురించీ ఈ అట్టమీది కథ ద్వారా మాకు తెలీని ఎన్నో విషయాలను తెలుసుకున్నాం. అలాగే, బాలనటిగా తన జీవితాన్ని ప్రారంభించిన మీనాకుమారి హీరోయిన్‌గా రాణించినా నిజ జీవితంలో ఎదురైన చేదు అనుభవాల వల్ల మద్యానికి బానిసై మరణించడం బాధాకరం. ఆ మహానటిని గురించి 'లాహిరి లాహిరిలో' చదివి మన 'సావిత్రి'ని కూడా గుర్తు చేసుకున్నాం. "మీనాకుమారి, సావిత్రి"- వీరిద్దరి సినీ మీడియా నిజ జీవితాల్లో ఎన్నో సారూప్యతలు ఉండడం యాదృచ్ఛికం.

గొల్లమందల సురేష్‌కుమార్,
సీతారాంపురం, ఖమ్మం.

విలువైన సమాచారం అందుతోంది

వారం వారం అందిస్తున్న 'చూద్దామా" శీర్షిక ద్వారా విలువైన యాత్రా స్థలాల సమాచారం సులభంగా దొరుకుతోంది. ఈ వారం అందించిన 'నైనిటాల్' అందాలు ఆశ్చర్యపరిచాయి. విలువైన పౌరాణిక చారిత్రక అంశాలను మేళవించి పొందుపర్చిన ఈ వ్యాసం బాగుంది. పైగా ఆ ప్రాంతానికి ఎలా వెళ్లాలో కూడా సవివరంగా చిత్రరూపంగా అందించిన తీరు చాలా చక్కగా ఉంది. కొత్త పుస్తకాలు శీర్షికన వారం వారం వైవిధ్యభరిత పుస్తకాల సమాచారం అందుకోగలుగుతున్నాం. ప్రతి వారం రెగ్యులర్ శీర్షికలతో పాటుగా సందర్భాను సారంగా సంబంధిత అంశాలకు చోటిస్తే మరింత బాగుంటుంది.

అమ్మిన శ్రీనివాసరావు, చర్ల.

చూడాల్సిందే

శ్రీ తుర్ల పాటి కుటుంబ రావు ప్రతిభా విశేషాలు కొనియాడదగినవి. విశిష్ట వ్యక్తులకే విశిష్ట వ్యక్తి ఆయన. ఆయనంటే తిరుగులేదు. తెలుగుకు ప్రాచీన భాషగా గుర్తింపు వచ్చి తీరుతుంది. పరిశుభ్రతా ప్రపంచం నైనిటాల్ చూడాల్సిందే. 'కళ్లకు' కట్టి చూపించారు. మజ్జిగ చారు అనకుండా మజ్జిగ పులుసు అన్నారు. మజ్జిగ పులుసు రుచి చూడాల్సిందే. నిమ్మ కాయ పచ్చడి, చిప్స్ రుచి బావుంటుంది కూడా.

వాస్తు రామచంద్రరావు,
రాంజీనగర్, నెల్లూరు.

బాగుంది

ఈ వారం స్నేహలో అందించిన శీర్షిక అమ్మవారి సంబరం కథలో యోగేందర్ వర్ణాంతర వివాహం చేసుకొన్న ఆదర్శ వ్యక్తి. సమాజంలో పేరుకుపోయిన సనాతన భావజాలం కారణంగా అవ మానానికి గురై వూరు వదిలి వెళ్ళ వలసి వచ్చింది. తనకంటే కింది కష్ట జీవితాలతో పోల్చుకుంటూ ప్రపంచీకరణవైపు పరిగెత్తకుండా అందరూ హేళన చేస్తున్నా ఆదర్శమైన, సామాన్య జీవితం గడుపుతాడు. పదిహేనేళ్ల తరువాత అమ్మవారి సంబరంలో ఎక్కువ మంది పాల్గొనటం చూసి

సంతోషిస్తాడు. కుల వివక్ష, ఆర్థిక అంతరాలు లేకుండా అమ్మవారిని కలవటం యోగేందర్‌కు సంతోషాన్నిచ్చింది. ప్రపంచీకరణ ఐటి బూమ్ వచ్చాక చదువులు పెరిగాయి. ఉద్యోగాలు పెరిగాయి. సంపాదన పెరిగింది. కుల, రాష్ట్ర పరిధిలు దాటి వివాహాలు చేసుకొంటున్నారని సంతోషపడతాడు. అలుగు ఆచారాన్ని పాటించే వారు ఇదివరలో వంద లోపు వుంటే ఇపుడు వెయ్యికిపైగా వుండడం ఆశ్చర్యకరం. మనుషులు మర బొమ్మలైపోతున్నట్లు మసకమసకగా కనిపిస్తున్నదని వర్ణిస్తాడు. సామాజిక పరిణామంలో వచ్చిన మార్పును విశ్లేషించే యోగేందర్ అలుగు అనే మూఢనమ్మకాన్ని, భక్తికనపరచేవారి సంఖ్య పెరగడాన్ని చూసి ఆనందించడం మంచి పరిణామమా? శాస్త్రీయ దృక్పథంతో, విశ్లేషించి చిన్న విషయంగానైనా సమాజ తిరోగమనాన్ని సూచన ప్రాయంగానైనా చర్చిస్తే బాగుండేది. సామాజిక శాస్త్రవేత్తలు మూఢ నమ్మకాలను తన వాదనతో ఖడించలేకపోవటం ఒక లోటుగా అనిపిస్తున్నది.

మురళీధర్, విజయవాడ.

ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహి తులు, సహోద్యోగులు, ఇరుగు పొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్విం చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచి కరమైన వంటలు, అల్పా హారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుం టారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదల చుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్టేట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

సరదా సరదా సమ్మర్ క్యాంప్‌లు

శైలి

వేసవి సెలవులు వచ్చాయంటే చాలు పిల్లలకు పట్టణాల్లో సమ్మర్ క్యాంప్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. 'కాదేదీ ధనార్జనకు అనర్హం' అనే రోజుల్లో పిల్లల్ని ఈవిధంగా ఆకర్షించి సొమ్ము చేసుకోవడం పరిపాటైపోయింది. అందుకే మళ్ళీ స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ గ్రామర్ అంటూ ఇంగ్లీష్‌నే రుబ్బిస్తున్నారు. ఇంకొందరైతే చిన్నప్పటి నుండే పర్సనాల్టీ డెవలప్‌మెంట్ పేరుతో బిజినెస్ మేనేజ్‌మెంట్‌ను కూడా బోధిస్తున్నారు. కంప్యూటర్ కోర్సులైతే ఇక సరేసరి. ఒక రకంగా ఇది పిల్లలపై జరిగే అత్యాచారమని మానసిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

కొన్ని సమ్మర్ క్యాంప్‌లు మాత్రమే ఇందుకు మినహాయింపు. ఎక్స్‌ట్రా కరిక్యులరీ యాక్టివిటీస్ (పాఠ్యేతర అంశాలు) పై దృష్టి పెట్టి నేర్పిస్తాయి. ముఖ్యంగా లలిత కళలు, సంగీతం, సాహిత్యం, వాద్యం, శిల్పము, చిత్ర లేఖనము, నాట్యము, నటన మొదలగు వాటిని నేర్పించే నిష్ణాతులు వేరుగా ఉంటారు. ఇంకొన్ని ప్రత్యేకంగా క్రీడలపైనే కేంద్రీకరిస్తాయి. టెన్నిస్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఇన్‌డోర్ అవుట్‌డోర్ గేమ్స్ శిక్షణతోపాటు స్విమ్మింగ్, స్కేటింగ్ కూడా నేర్పిస్తున్నాయి. వీటికోసమే ప్రత్యేకంగా ఎక్కడికక్కడ క్లబ్స్ కూడా వెలుస్తున్నాయి.

పిల్లలు తమ రొటీన్ ఎడ్యుకేషన్ లైఫ్‌కు భిన్నంగా కాస్త ఎంజాయ్ చేసే విధంగా, అందులో కొంత నేర్చుకుని భావిజీవితంలో ఉపయోగించుకునేందుకు వీలుగా ఈ సమ్మర్ క్యాంప్‌లు పుట్టుకొచ్చాయి. పిల్లల అభిరుచి, తల్లిదండ్రుల ఆర్థికస్థోమత, కాలం, స్థలం ఇవన్నీ పిల్లలు సమ్మర్ క్యాంప్‌లో చేరేందుకు తోడ్పడుతున్నాయి. ఒన్ వాక్ టెన్ డేస్ క్యాంప్‌ల నుండి మంత్లీ, బైమంత్లీ, క్యాంప్‌లు కూడా ఉంటున్నాయి. వందల రూపాయల నుండి వేల రూ॥ల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయి. అక్కడక్కడ కొన్ని ఉచితంగా లేకపోలేదు.

తమ రొటీన్ ఎడ్యుకేషన్‌లో పొందలేని వాటిని ఈ సమ్మర్‌క్యాంప్‌లో పొందడానికి పిల్లలు ఎక్కువ ఇష్టపడతారు. తమలో నిద్రాణమై ఉన్న కళాభినివేశం, క్రీడాభినివేశం ఇలాంటి సందర్భంలో పెల్లుబుకుతుంది. సరైన అదునుగల క్యాంప్, పదునుగల శిక్షకుడు (టీచర్) లభిస్తే ఇక చూస్కో నాసామిరంగా వారి కళ పురివిప్పి నాట్యం చేస్తుంది. కొందరికి తమ జీవిత గమనానికి దిశానిర్దేశం కూడా చేస్తాయనడంలో సందేహపడక్కర్లేదు. వృత్తి ప్రవృత్తి ఒక్కటి కాగలిగితే జీవితానికి కావాల్సింది ఇంకేం ఉంటుంది?

పిల్లల్లో సహజంగానే కళాదృష్టి ఉంటుంది. అనుకరణ వారి ఎదుగుదలలో భాగమే. భాష, నడక, ప్రవర్తన... వంటివి ఎవరూ పెద్దగా నేర్పకుండానే వాటికవే వస్తుంటాయి. వీటితోపాటు అందమైన కథలు తెలుసుకోవాలని, ఆ ఊహా ప్రపంచంలో విహరించాలనే ఆసక్తి గొప్పగా ఉంటుంది. పక్షుల్లాగా, జంతువుల్లాగా, రాకుమారుల్లాగా, మహారాణుల్లాగా, భటులుగా, చెలికత్తెలుగా భావించుకుంటారు. నటిస్తూ మహాసరదా పడిపోతుంటారు. గుర్రపుస్వారీ నుండి నవీన విహంగాల రాకెట్స్ వరకు రకరకాల వాహనాలను వారివారి శైలిలో నడపడానికి ఇష్టపడుతుంటారు. నాటి విఠలాచార్య చిత్రాల నుంచి నేటి హారీపోటర్ చిత్రాల వరకు పిల్లలకు ఇలాంటి ఊహలు, కలలు, మాయలు అంటే యమ సరదా అని వీటిని కళల ద్వారా, నటన ద్వారా తమ అనుభవంలోకి తెచ్చుకోవడానికి ఇష్టపడుతుంటారని మనకు అర్థమవుతుంది.

మగపిల్లలు పెద్దవాళ్ళలాగా పొలం పనులు, వృత్తి పనులు అవీ ఇవీ నటిస్తే ఆడపిల్లలు లక్కపిడతలతో వంటలు చేసి వడ్డిస్తారు. బొమ్మల పెళ్ళిళ్లు చేసి కుటుంబజీవనాన్ని కళ్ళకు కడ్తారు. ఇందుకు ఎంతో నేర్పు, సృజనాత్మకతను ప్రదర్శిస్తారు. దగ్గరగా పరిశీలిస్తే ముచ్చటపడటం, ఆశ్చర్యపడటం పెద్దల వంతు అవుతుంది.

అయితే ఈ నటనను, కళలను, ఓ క్రమ పద్ధతిలో నేర్చుకోవడమే శిక్షణ. ఉదాహరణకు గాత్ర సంగీతానికి స్వరసాధన అవసరం. 'సరిగమపదని' ఈ సప్తస్వరాలతోనే ఎన్నో రాగాలను సృష్టిస్తారు. మనోభావాలకు రాగాలు అద్దంపడుతూ రంజింపచేస్తాయి. పిల్లల్లో సహజంగా ఉండే గాత్ర మాధుర్యానికి సంగీత శాస్త్రాన్ని జోడిస్తే శక్తిగా మారుతుంది. రసజ్ఞతకు లోటు ఉండదు. అన్నిటికంటే ముఖ్యంగా తమ సంగీతంతో, గాత్రంతో ఎక్కడ లోపం ఉందో కనిపెట్టి దిద్దుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది ఒక్క సంగీతానికే కాదు అన్ని కళలకు, క్రీడలకు వర్తిస్తుంది. అంటే సమ్మర్ క్యాంప్‌లు ఈ విధమైన ప్రాథమిక శిక్షణ ఇవ్వడానికి పాటుపడాలే తప్ప కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌కే పరిమితం కావడం సరికాదు.

అలాగే సాహిత్యంలో కూడా. కవిత్వం, రచనలు చేయడంలో ప్రాథమిక సూత్రాలు, మెళుకువలు నేర్పడానికి వీలవుతుంది. డ్రాయింగ్ చిత్రాలు గీయడం, పెయింటింగ్ వేయడం, ఒరిగామి (పేపర్‌తో బొమ్మలు, ఆటవస్తువులు చేయడం) వంటివన్నీ నేర్పించవచ్చు. జనవిజ్ఞాన వేదిక వంటి సంస్థలు బాలల సందడిలో (చిల్డ్రన్ ఫెస్టివల్) ఇలాంటి ఉత్సాహపూరితమైన కార్యక్రమాలు పిల్లలతో చేయిస్తుంటాయి. పిల్లలు ఎంతో సంతోషంతో పాల్గొంటారు.

ఇక రంగస్థలం నటన విషయానికి వస్తే చతుర్విధ అభినయాలు ప్రాథమిక శిక్షణలో భాగంగా ఉంటాయి. ఆంగికాభినయం, వాచికాభినయం, ఆహార్యాభినయం (మేకప్, వేషధారణ) సాత్వికాభినయం (మనస్సుతో నటించడం) తనదిగాని పాత్రను తనదిగా నమ్మి ఎదుటివారిని అంటే ప్రేక్షకుల్ని నమ్మించే ప్రయత్నమే నటన.

ఏది ఏమైనా ఈ సమ్మర్ క్యాంప్‌లో పిల్లలు నేర్చుకోవడం కంటే ఏమేమి ఎలా నేర్చుకోవచ్చో తెలుసుకోవడం వీలవుతుందని చెప్పవచ్చు. ఒక రకంగా ఆ రంగాల ప్రవేశానికి చిన్నారులకు ముంగిళ్ళలా తోడ్పడతాయి. ఆ తర్వాత అభ్యాసం అనేది వారి ఇష్టాయిష్టాలు, శక్తిసామర్థ్యంపై ఆధారపడివుంటుంది. ఎందు కంటే కళల క్రీడల అభ్యాసానికి అంతమే ఉండదు కదా.

ప్రపంచీకరణ పరుగులో మనిషి కేవలం డబ్బు సంపాయించే యంత్రంగా మారేందుకే మళ్ళీ సమ్మర్‌క్యాంప్‌లు ఉపయోగ పడాలంటే అంతకంటే దుర్మార్గం మరొకటి ఉండదు. మనోవికాసానికి, దేహదారుఢ్యానికి ప్రతిదానికి కళలు, క్రీడలు అవసరం. విద్యాసంస్థల్లో అవి పిల్లలు పొందలేనప్పుడు కనీసం ఈ సమ్మర్ క్యాంపుల్లోనైనా వాటిని అందించడం పెద్దల కనీస బాధ్యత. యంత్రంలా మనిషి మారకుండా మనిషితనంతో మనిషి చిన్నప్పటినుండే మిగలడానికి కళలు, క్రీడలు తోడ్పడతాయనడంలో ఎవ్వరికీ సందేహం ఉండక్కర్లేదు.

ఆ క్రమంలో ఈ సమ్మర్ క్యాంప్‌లు పిల్లలకు మండు వేసవిలో చల్లటి సేద తీర్చే చెట్టు నీడలా ఉపకరిస్తాయని ఆశిద్దాం.

❋

చూద్దామా...

యాజీవ్



హిల్‌స్టేషన్లలో డార్లింగ్ డార్జిలింగ్

హిల్‌స్టేషన్ల గురించి చెప్పకుంటూ వాటి రాణి గురించి చెప్పకోకపోవడం బాగోదు. మన దేశంలో అతి ప్రజాదరణ పొందిన హిల్‌స్టేషన్ డార్జిలింగ్. సముద్రమట్టానికి 7000 అడుగుల ఎత్తులో ఉండే డార్జిలింగ్ పశ్చిమ బెంగాల్‌లో ఉంది. ఇది సిక్కిం రాజు ద్వారా 1835లో ఈస్ట్ ఇండియా కంపెనీకి బహుమతిగా లభించింది. అసలు మన దేశంలో హిల్ స్టేషన్లంటూ కొన్ని ఏర్పడ్డాయంటే వాటికి కారణం భారతదేశపు వేడిని తట్టుకోలేక కొండలెక్కిన బ్రిటీషు వారి వల్లేనేమో!

హిమాలయాల పాదాల దగ్గర, సిక్కిం, నేపాల్, భూటాన్ మధ్య ఉన్న డార్జిలింగ్ ఒక అద్భుత విహార స్థలం. పురాణాల ప్రకారం ఇంద్రుడి వజ్రాయుధం ఈ ప్రదేశంలో పడిందనీ (డార్జిలింగ్-టిబెట్ భాషలో పిడుగు పడ్డ స్థలం), డార్జిలింగ్- హిమాలయాల్ని ఏలే శివుని ప్రదేశమనీ- చెప్పుకుంటారు. టైగర్ హిల్స్ అనే ఎత్తైన ప్రదేశం నుండి హిమాలయ శ్రేణి మూడవ ఎత్తైన శిఖరం కాంచన గంగ దేదీప్యమానంగా కనిపిస్తుంది. వాతావరణం మబ్బు లేకుండా ఉంటే ఎవరెస్టు శిఖరం కూడా కనిపించే అవకాశం ఉంది.

డార్జిలింగ్ చుట్టుపక్కల చాలా దర్శనీయ స్థలాలున్నాయి. డార్జిలింగ్ పట్టణంలో అతి ముఖ్య ప్రదేశం చౌరస్తా లేదా మాల్. ఈ మాల్‌రోడ్డుపై అనేక షాపులుంటాయి. ఆ మార్గం క్రమంగా పైకి వెళ్లి ఒక చదును ప్రదేశంలో ముగుస్తుంది. ఆ ప్రదేశం నుండి తాపీగా కాంచనగంగ పర్వతాన్ని చూడవచ్చు.

మాల్‌రోడ్‌కి కాస్త దూరంలో అబ్జర్వేటరీ హిల్ ప్రదేశం ఉంది. దీనిని స్థానికంగా మహాకాల్ బాబాకాస్థాన్ అని పిలుస్తారు. ఇక్కడే మహాకాల్ ఆలయం, దాని సమీపంలోనే బౌద్ధ ఆలయం ఉన్నాయి. ఏడాది పొడవునా ఈ ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటోంది.

డార్జిలింగ్‌కి పదకొండు కిమీ దూరంలో 8,515 అడుగుల ఎత్తులో టైగర్ హిల్ అనే కొండ ఉంది. దీని పైనుండి సూర్యోదయాలు చూడటానికి రెండు కళ్లూ చాలవు. ఆ అందమైన సూర్యోదయ కాంతుల్లో ఎవరెస్టు శిఖరమూ, కాంచనగంగ, మకాలు పర్వతాలు మరింత అందంగా అగుపిస్తాయి. ఈ శిఖరాలు మానవులను ఉసిగొల్పి, తమని అధిరోహించేలా చేయించుకొంటున్నాయని ఊరికే అనలేదు.... అంత అద్భుతంగా ఉంటాయి హిమాలయాలు. టైగర్‌హిల్ చేరుకోవడానికి రైలు మార్గం కూడా ఉంది. డార్జిలింగ్ హిల్ రైల్వేలో అతి ఎత్తైన స్టేషన్ ఇక్కడే ఉంది. అదే 7407 అడుగుల ఎత్తులో ఉండే ఘూమ్‌స్టేషన్. టైగర్ హిల్‌కి దగ్గర్లోనే ఒక చిన్న సరోవరం కూడా ఉంది. సెంచాల్ సరస్సు అందమైన పిక్నిక్ స్థలం కూడా.

ఇక్కడ బౌద్ధ ఆశ్రమాలు ఉన్నాయి. వీటిన గొంపాలు అంటారు. వాటిల్లో కట్టబడ్డ ఘూమ్ గొంప చాలా ప్రసిద్ధమైంది.

డార్జిలింగ్‌ని చేరడానికి చాలా మార్గాలున్నాయి. కోల్‌కతా నుండి జల్‌పాయిగురికి చేరి, ఇక్కడి నుండి 'టాయ్ ట్రెయిన్' ద్వారా వెళ్లడం మధురానుభూతినిస్తుంది. ఒక శతాబ్దం కంటే పూర్వం నిర్మించిన ఈ రైలు మార్గం అపురూపమైంది. యునెస్కో వారి ప్రపంచ హెరిటేజ్ సైట్‌లలో దీనినీ చేర్చారు. నెమ్మదిగా కొంత దూరం ముందుకీ, కొంత దూరం వెనక్కీ వెళ్తూ నడిచే ఈ 'బొమ్మరైలు' ప్రయాణం తప్పక చేయవలసినదే. ఈ మార్గం ఇప్పటికే ఎన్నో సినిమాల్లో కనిపించినా స్వానుభవం దారే వేరు కదా!

డార్జిలింగ్‌లో హిమాలయ మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్, జూ, రాక్ గార్డెన్, బౌద్ధ ఆశ్రమాలు వంటివి అన్నీ చూడదగ్గ ప్రదేశాలే. ఇక్కడే టెన్సింగ్ నార్కేకి సంబంధించిన ఇల్లు కూడా ఉంది. నార్కే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన తొలి మానవుడు.

ఇక్కడ స్థానికులు గూర్ఖాలు. వాళ్లు సౌమ్యంగా, కలివిడిగా ఉంటారు. డార్జిలింగ్ మరో దానికీ ప్రసిద్ధి - డార్జిలింగ్ టీ. విస్తారమైన తేయాకు తోటలు కనువిందు చేస్తాయి. ప్రపంచ ప్రసిద్ధి పొందిన డార్జిలింగ్ టీ తప్పక రుచి చూడాలి.

డార్జిలింగ్‌కి సుమారు 50 కిమీ దూరంలో కాలింపాంగ్ అనే గ్రామం ఉంది. విహర యాత్రికుల తాకిడి అంతగా ఉండని ఈ ప్రదేశం అత్యంత ప్రశాంతంగా, రమణీయంగా ఉంటుంది.

ఎటు చూసినా ఎత్తైన పర్వతాలు, లోతైన లోయలు, పచ్చని వృక్షాలు, తివాచీ పరిచినట్టుండే తేయాకు తోటలు, కొండ మార్గాల్లో నింపాదిగా ప్రయాణించే బొమ్మరైలూ... ఆ పాదమస్తకం ఉన్ని దుస్తుల్లో బొమ్మల్లా తిరిగే గూర్ఖాల పిల్లలూ, ప్రకృతి రమణీయతకు మరో రూపం. ఈ వేసవిలో కాకపోతే మరోసారి... దీనిని చూడటం మరవద్దు.

❄

ఆరోగ్యం



డా॥ వి.చంద్రమోహన్,
యూరాలజిస్ట్
మెడిసిటీ హాస్పిటల్స్, హైదరాబాద్.
ఫోన్ : 9848991666

కథా నిలయం

వేసవితో మూత్ర సమస్యలు



వేసవిలో దక్షిణ భారత దేశంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎక్కువ చెమట రావడం, దాహం వేయడం, మూత్రం తక్కువ రావడం, శ్వాసక్రియలో తేమ ఎక్కువగా పోవడం జరుగుతాయి. ఈ పరిస్థితుల్లో సాధారణంగా కంటే ఎక్కువ నీళ్లు తాగాలి. కానీ చాలా మంది పని ఒత్తిడి వల్ల నీళ్లు ఎక్కువగా తీసుకోలేకపోతున్నారు. ఉదయం టిఫిన్ చేశాక తాగిన నీళ్లు, మళ్లీ భోజనం సమయంలో తాగుతున్నారు. మధ్య మధ్యలో కాఫీలు, టీలు తప్ప నీళ్లు తాగడం లేదు. నీళ్లు తాగకపోవడం వల్ల సాయంత్రం అయ్యేసరికి డీహైడ్రేషన్‌కు గురై తలనొప్పి వస్తుంది. అలసట అనిపిస్తుంది. ఏ పనిమీదా ఆసక్తి కలగదు.

నీళ్లు సరిగ్గా తీసుకోకపోతే పైన పేర్కొన్నవే కాకుండా మూత్ర సంబంధ సమస్యలు వస్తాయి. ఇందులో ఒకటి రాళ్లు ఏర్పడడం. మూత్రంలో నీరు, లవణాలుంటాయి. మూత్రం తక్కువ వస్తుంటే, నీళ్లు తక్కువైతే మూత్రం చిక్కగా మారి బ్యాక్టీరియా పెరగడం వల్ల ఇన్‌ఫెక్షన్ వస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా మూత్రవిసర్జన చేస్తారు. ఎందుకంటే వీరిలో మూత్రం ఎక్కువగా తయారవుతుంది. వీరు కూడా నీళ్లు ఎక్కువ తీసుకోకపోతే డీహైడ్రేషన్‌తో ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదముంది. సాధారణంగా మూత్రం మనం తాగిన నీళ్లలా ఉండాలి.

చిక్కగా అవ్వడం వల్ల మూత్రంలో మంట, మూత్ర విసర్జన తర్వాత లాగుతున్నట్లు వుంటుంది. దీనికంతటికి కారణం అసిడిటి. కడుపులో అసిడిటి ఎలా ఉంటుందో మూత్రంలో కూడా అసిడిటి ఉంటుంది. దీని వల్ల కొన్ని సమస్యలొస్తాయి. ఇందులో ముఖ్యమైనది రాళ్లు ఏర్పడడం. మూత్రపిండాల్లో 12 నుంచి 14 నాళాలుంటాయి. ఇక్కడి నుంచి ఫిల్టర్ అయ్యి నీళ్లు చుక్కలు చుక్కలుగా పడి మూత్రంగా మారుతుంది. అక్కడి నుంచి మూత్రనాళాల ద్వారా బయటకు వస్తుంది. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. ఉదాహరణకు ... ఒక గ్లాసులో కొద్దిగా ఉప్పు వేస్తే కరుగుతుంది. ఇంకొంచెం ఉప్పు వేస్తే కరుగుతుంది. మరి కొంచెం ఉప్పు వేస్తే కరగదు. పేరుకుపోతుంది. అలాగే ఫిల్టర్ చివరన పొరల్లాగా లవణాలు పుట్టలు పుట్టలుగా పేరుకుపోతాయి. ఇలా కొన్ని పొరలుగా పేరుకుపోవడం వల్ల రాళ్లు తయారవుతాయి.

ఎండాకాలంలో నీళ్లు ఎక్కువ తీసుకోకపోవడం వల్ల, ఫ్రీ ఫ్లో లేక రాళ్లు కిందపడతాయి. కిందికి వచ్చినప్పుడు తట్టుకోలేనంత నొప్పి వస్తుంది.

పాలకూర, క్యాబేజీ, టమోటాల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వేసవిలో వీటిని తీసుకోవడం వల్ల ఇందులో వుండే కాల్షియం మూత్రంలో కలిసి పేరుకుపోయి రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది.

అకస్మాత్తుగా మూత్రం రావడం ఆగిపోయే సమస్య వృద్ధుల్లో కనిపిస్తుంది. పురుషుల్లో మూత్ర మార్గం వద్ద ప్రొస్టేట్ గ్రంధి ఉంటుంది. ఈ గ్రంధి పెరగడం వల్ల మూత్రం ఆగిపోతుంది.

ఇన్‌ఫెక్షన్ ఉన్నా, చాలా చల్లటి పదార్థాలు తీసుకున్నా, ఎక్కువసేపు మూత్రం పోయకుండా ఆపినా, అధికంగా ఆల్కహాలు తీసుకున్నా ఉదయం లేవగానే మూత్రం రాదు. ఇలాంటి వారిలో అత్యవసర పరిస్థితిలో ట్యూబ్ వేయాల్సిన అవసరం ఉంటుంది.

లక్షణాలు

1) మూత్ర ధార సరిగ్గా పడకపోవడం 2) ముక్కి ముక్కి రావడం 3) దూరం పడకపోవడం 4) రాత్రిపూట మూత్ర విసర్జనకు ఎక్కువగా వెళ్లడం 5) ప్రయాణాల్లో మూత్రం వచ్చినప్పుడు వెంటనే పోయాలనిపించడం 6) ఒకసారి విసర్జన చేశాక లోపల కొంత మిగిలినట్లు అనిపించడం7) నడుం నొప్పి 8) జ్వరం

లక్షణాలను బట్టి మూత్ర పిండాల వ్యాధి ఉందేమోనని అనుమానించొచ్చు. ఇదేకాక కాళ్లవాపు, మొహం వాపు ఉంటే ఈ వ్యాధి ఉన్నట్లు అనుమానించొచ్చు.

ఎవరికి?

ఈ సమస్యలు ఎండలో ఎక్కువగా పనిచేసే వాళ్లకు, సరైన ఆహారపు (పోషకాహార లోపం) అలవాట్లు లేని వాళ్లకు, నీళ్లు తక్కువగా తీసుకునే వాళ్లకు ఈ సమస్యలొస్తాయి. బయట పనులు చేసేవారు పని ఒత్తిడి వల్ల నీళ్లు ఎక్కువ తీసుకోరు.

నిర్ధారణ, పరీక్షలు

ఈ లక్షణాలున్న వారికి సాధారణ మూత్ర పరీక్ష.. కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ చేయాలి. ఇందులో మూత్ర సంబంధమైన చాలా సమస్యలు తెలుస్తాయి. ఆ తర్వాత అవసరమైతే అల్ట్రా సౌండ్ టెస్ట్ చేస్తారు. మూత్ర పిండాల పనితనం గురించి తెలుసుకునే 'క్రియాటిన్' పరీక్ష చేస్తారు.

చికిత్స

రాళ్లు ఉంటే సైజును బట్టి (4 మిల్లీమీటర్ల వరకు) వాటంతటవే పోతాయి. 4 మిల్లీమీటర్ల నుంచి 1 సెంటీమీటర్ వరకున్న రాయిని బయటి నుంచి 'బ్లాస్ట్' పద్ధతిలో తొలగిస్తారు. 1 సెంటీమీటర్ కన్నా ఎక్కువ ఉంటే శస్త్ర చికిత్స అవసరం లేకుండా 'ఇంట్రా బ్లాస్ట్' పద్ధతిలో తొలగిస్తారు. ఇంకా పెద్ద రాళ్లు 5, 6 సెంటీమీటర్లు ఉంటే ఓపెన్ ఆపరేషన్ ద్వారా తొలగిస్తారు. మూత్రపిండాల సమస్యల వల్ల రెండు మూత్రపిండాలు చెడిపోతే డయాలసిస్ చేయించుకోవచ్చు. కానీ ఇది రెండేళ్ల వరకే. ఆ తర్వాత మూత్రపిండాల మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవాల్సి ఉంటుంది.

నివారణ

ఈ సమస్య నివారణకు ముఖ్యంగా ఎండాకాలంలో రోజుకు రెండు లీటర్లకంటే ఎక్కువ నీళ్లు తీసుకోవాలి.

ఓ మంచి పుస్తకం

తెర

> "అపూ శైశవం ఈ ప్రకృతి సౌందర్యంలో పెనవైచుకుని గడిచిపోతోంది. ఒక రుతువు వెళ్లిపోయి మరో రుతువు ఎప్పుడొచ్చేదీ, ఈ చెట్లలో ఆకాశంలో గాలిలో పక్షుల కలకూజితాలలో వెల్లడవుతూనే వుంటుంది. రుతువు రుతువుకీ ఇచ్ఛామతీ నదిలో వచ్చే కొత్త మార్పులు గ్రహించగల గ్రాహ్యత వస్తోంది వాడికి. ఏ రుతువులో చెట్లలో నదుల్లో భూమిలో ఆకాశంలో పుష్పాల్లో ఫలాల్లో ఎలాంటి పరివర్తన వచ్చేదీ వాడు బాగా తెలుసుకున్నాడు. వీటన్నితోటి 'సన్నిహితత్వం' వాడికి చాలా ఇష్టం. ఇవేవీ లేని జీవితాన్ని వాడు వూహించుకోలేడు.ఆ అపురూప దృశ్యాలను చూస్తూ. పెరుగుతున్నాడు.... వీటన్నిటి అపురూప విశాల సౌందర్యమూ అప్పుడప్పుడే వికసిస్తున్న ఉత్సాహపూరితమైన అపూ అనావిల హృదయంలో హత్తుకుపోయింది. వాడిలో సౌందర్య తృష్ణను రేకెత్తించింది. వాడి చెవిలో రహస్యంగా అమృతదీక్షా మంత్రాన్ని ఉపదేశించింది. అపూ జీవితంలో ఎన్నడూ ఆ శిక్షణను మర్చిపోలేడు. శాశ్వత సౌందర్యోపాసన దీక్షను తనకు తెలియకుండానే విశాల ప్రకృతి మెల్లి మెల్లిగా వాడిచేత స్వీకరింపచేస్తోంది....



అభాగ్య బాలుని అపురూప ప్రపంచం...

ప్రసిద్ధ బెంగాలీ రచయిత విభూతి భూషణ్ బంధోపాధ్యాయ అపురూప రచన 'పథేర్ పాంచాలి' ఇతివృత్తం స్థూలంగా ఇది. అభాగ్య కుటుంబంలో పుట్టిన అపూ బాలుడు ఆశ్చర్యంగా అమాయకంగా ఆసక్తిగా చుట్టూ వున్న ప్రపంచాన్ని ప్రకృతిని పరిశీలించి అవగాహన చేసుకున్న క్రమం ఈ కథ. పథేర్ అంటే 'పథంలో'. పాంచాలి అంటే 'ఒక జానపద కథాగీతం' అని అర్థం. ఇంతకూ ఈ నవలకు గల మరో అతి గొప్ప విశేషం అందరికీ తెలుసు. భారతీయ చిత్రాలను కొత్త పుంతలు తొక్కించి ప్రపంచ చలన చిత్ర చరిత్రలోనూ సుస్థిర స్థానమాక్రమించిన సత్యజిత్ రే తొలి కళా ఖండం 1955లో ఇదే పేరుతో ఇదే నవల ఆధారంగా నిర్మితమైంది. తర్వాత దాని కొనసాగింపుగా రే 'అపరాజిత(1956), 'అపూర్ సంసార్'(1959) అని మరో రెండు చిత్రాలు తీశారు. ఈ మూడింటినీ అపూ త్రయం (ట్రయాలజీ) అని పిలుస్తుంటారు.

రవీంద్రుని శాంతి నికేతనంలో లలిత కళలు, రేఖా విన్యాసాలు అభ్యసించి చలన చిత్ర కళపై ఎనలేని మక్కువతో రే బయటకు వచ్చాడు. కాని భారతీయ చిత్రాలు చూస్తే ప్రేమలు లేదా పురాణాలు రాజ్యమేలుతున్నాయి. ఇది ఆయనకు చాలా కష్టం కలిగించింది. జీవితమే ముడిసరుకుగా వాస్తవికంగా తీసిన చిత్రాలు రూపొందాలని ఆయన భావించాడు. నూతనంగా స్వాతంత్ర్యం సముపార్జించుకున్న నేపథ్యంలో దేశంలో ఉత్సాహం తొణకిసలాడుతోంది. ఆ ఉత్సాహం మధ్యలోనే సరికొత్త సవాళ్లు, సామాజిక అసమానతలూ వెన్నాడుతున్నాయి. ఈ పరిస్థితిని ప్రతిబింబించేలా మానవానుభూతులను అను భవాలను ప్రగాఢంగా చిత్రించే కథ కోసం ఆయన చేసిన అన్వేషణ 'పథేర్ పాంచాలి' దగ్గరకు నడిపించింది. ఇది అప్పటికే బెంగాలీ సాహిత్య లోకంలో గొప్ప సంచలనం కలిగించిన నవల. విభూతి భూషణుడు తన స్వీయ గాథను కూడా కలగలిపిన ఈ నవలను 1928-29 మధ్య 'విచిత్ర' అనే పత్రికలో ధారావాహికంగా రాశారు. అదే ఏడాది నవలగానూ వెలువడింది.

జీవితానుభవాలను లోతులనూ సహజంగా చిత్రించే రచయితగా విభూతి భూషణ్ ప్రసిద్ధుడు. ముఖ్యంగా ఆయన రచనల్లో బాలల పాత్రలు చాలా అద్భుతంగా అలరారుతుంటాయి. వాటిద్వారానే ఆయన లోకంలో వైరుధ్యాలు, వైషమ్యాలూ విజయాలూ, విషాదాలూ అన్నిటినీ చూపించగలుగుతాడు. ప్రతిదీ విప్పారిన కళ్లతో చూసే పిల్లలు వాస్తవానికి విశ్వదర్శనానికి తెరచిన గవాక్షాల వంటివారని విభూతి భూషణుడి భావన, సత్యజిత్‌రే సృజన కూడా అదే. అందుకే 'పథేర్ పాంచాలి' అంత గొప్ప ముద్ర వేసింది.

ఈ నవలలో కథ చాలా చిన్నది. నిశ్చందిపురానికి చెందిన హరిహరన్ అనే పేద బ్రాహ్మణుడు పెళ్లయిన కొన్నాళ్లకే దేశాలు పట్టి పోతాడు. ఒకింత పాండిత్యం వంటపట్టించుకుని కొన్నేళ్ల తర్వాత తిరిగొస్తాడు. భార్య సర్వజయ. చిన్నప్పుడే తలచెడిన ఇందిరమ్మ అనే దూరపు బంధువు మరెక్కడా దిక్కులేక వారిని ఆశ్రయించుకుని బతుకుతుంటుంది. వారి తొలి సంతానమైన దుర్గతో ఆమెకు ఎక్కడలేని అనుబంధం. కాని సర్వ జయ మాత్రం ఇందిరమ్మ ప్రార్థనలు వినకుండా బయటకు పంపించేందుకు కంకణం కట్టుకుని పోరాడుతుంది. తర్వాత పుడతాడు అపూ. ఆ సమయంలో దుర్గ బలవంతంపై ఇందిరమ్మ తిరిగి వచ్చినా మళ్లీ వెళ్లగొట్టబడుతుంది. చివరకు ప్రాణాలే విడుస్తుంది.

అక్కా తమ్ముళ్లిద్దరూ స్వేచ్ఛా వాయువుల్లా తిరుగు తుంటారు. ప్రకృతినే ప్రాణంగా ప్రేమిస్తుంటారు. అమ్మాయి అయినా సంకోచం లేకుండా తిరిగే దుర్గ కాస్త పెద్దరికం, బోలెడు ప్రేమాభిమానాలు జోడించి తమ్ముడికి అన్నీ చెబుతుంటుంది. వాడూ చిన్నవాడైనా అంతులేని ఆసక్తితో పరుగులు పెడుతుంటాడు. పేదరికం, సామాజిక అంతరాలూ, పరాధీనతలూ వారిని అడుగడుగునా అనేక అవమానాలకు గురి చేసినా పట్టించుకోరు. వారి కలలూ, కలవరాలూ కూడా అద్భుతమైనవే. రైలుపట్టాలను చూసినప్పుడు వారిలో కలిగే మహదానందం మారుతున్న దేశ పరిస్థితిని

సూచిస్తుంది. పల్లె జీవితంలో పారిశ్రామి కీకరణ ప్రవేశానికి అది సంకేతం (చిత్రంలో ఈ దృశ్యం చాలా అద్భుతంగా వుంటుంది). దానికి సమాంతరంగా శిథిల భారతీయ బ్రాహ్మణీయ భూస్వామ్య భావజాలపు నీలి నీడలు కూడా వుంటాయి. ముఖ్యంగా వాటి ప్రభావానికి మహిళలు, నిరుపేదలు కష్టజీవులు పడే అగచాట్లు అన్నీ అగుపిస్తాయి. ఈ మధ్యలో అపూ నాటక కళలోనూ, పుస్తక పఠనంలోనూ కూడా ఆసక్తి కనపరుస్తాడు. పేదరికం, సామాజిక అంతరాలు వారి కుటుంబానికి అనేక అగచాట్లు తెచ్చిపెడతాయి. చివరకు దుర్గ వాటికి విషాదకరంగా బలికావడం చదువరులను కూడా కలచి వేస్తుంది. తర్వాత హరిహరన్ బతుకు తెరువు కోసం ఆ వూరొదిలి కాశీకి బయలు దేరతాడు. అపూ, అతని తల్లి తొలిసారి రైలునూ, ఇతర ప్రాంతాలనూ చూసి ఆశ్చర్యపోతారు. కాశీలో ఆయన పాండిత్యం మెరుగైన ఆదరణ పొందుతుంది. అపూ అనేక కొత్త విషయాలు తెలుసుకుంటాడు. ఎందరో కొత్త స్నేహితులు దొరుకుతారు. కాని ఇంతలోనే హరిహరన్ జబ్బుపడి చనిపోతాడు. ఆ తర్వాత తల్లి మరిన్ని కష్టాల మధ్య బతుకీడుస్తుంటుంది. తను మాత్రం వీటన్నిటి మధ్య సహజ కౌతూహలాన్ని కాపాడుకుంటుంటాడు. చివరకు అక్కడ బతకలేక తిరిగి నిశ్చిందపురం వెళ్లాలని నిర్ణయించుకుంటారు.

ఈ నవల పిల్లల మీదగా సాగినా జీవితమంత విస్తృతిని అందిస్తుంది. పేదలు జీవితంతో చేసే పోరాటం తెలుస్తుంది. అన్ని బాధల మధ్యనా వారు జీవిత మాధుర్యాన్ని, ఆశనూ నిలబెట్టుకోవడంలో ముఖ్యంగా పిల్లలు ఎంత ప్రధాన పాత్ర వహించేది గోచరమవుతుంది. సత్యజిత్ రే తొలి ప్రయత్నంలోనే దీన్ని ఎన్నుకోవడానికి కారణం ఇదే. నవల చదివిన వారు చిత్రం చూడటం మంచిది. కీ.శే. మద్దిపట్ల సూరి బెంగాలీ నుంచి అనువదించడంలో సిద్ధహస్తులు. ఆయన 50 ఏళ్ళకిందట అందించిన ఈ నవల అచ్చతెలుగు పుస్తకంగా నడుస్తుంది. ఇప్పుడు హెచ్‌బిటి దాన్ని పునర్ముద్రించింది.

పథేర్ పాంచాలీ

బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ

తెలుగు: మద్దిపట్ల సూరి

వెల:80/-

పేజీలు: 258

ప్రతులకు:

హైదరాబాద్ బుక్‌ట్రస్ట్

ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,

గుడిమల్కాపూర్, హైదరాబాద్.

❋









సీరియల్

మూలం : **బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)**

తెలుగు సేత: **ముక్తవరం పార్థసారథి**

అమెరికన్ డేగ

జరిగినకథ:

"చాలా రోజుల తర్వాత, మిన్నెకాంజూల వైట్‌బుల్ ఒక పిక్టోగ్రాఫ్ (చిత్రలిపి-అక్షరాలకు బదులు బొమ్మల ద్వారా వ్యక్తపర్చుకోవటం)లో కస్టర్‌తో తను ముష్టియుద్ధం చేసి చంపినట్టుగా చిత్రించాడు. "రెయిన్-ఇన్-ది-ఫేస్", ఫ్లాట్‌హిప్, బ్రేవ్ బేర్‌లు తాము కూడా కస్టర్ గొంతు నులిమి చంపామన్నారు. రెడ్‌హార్స్ ప్రకారం, నిజంగా కస్టర్‌ను చంపింది ఒక అనామక యోధుడు! యుద్ధంలో పాల్గొన్న ఇండియన్లలో చాలామంది అసలు కస్టర్ ఎవరో తెలియదన్నారు. అందువల్ల అతణ్ణి ఎవరు చంపారో తెలిసే అవకాశమే లేదు."

(48వ భాగం)

"అనేక మంది ఇండియన్లు కలిసి, ఏకకాలంలో కస్టర్‌ను చంపారు" అంటూ సాక్ష్యమిచ్చాడు ఆ రోజు యుద్ధంలో పాల్గొన్న ఒక అరపాహో యోధుడు. "జింక తోలుతో కుట్టిన కోటూ, ప్యాంటూ వేసుకున్నాడు. నేను చూసినప్పుడు మోకాళ్ల మీదా, మోచేతుల మీద వంగి నిల్చున్నాడు. పక్కవైపు నుండి కాల్చారు. నోటి నుండి రక్తం కారింది. చుట్టూ సైనికులున్నారు. కాని అందరూ గాయపడి మూలుగుతున్నారు. ఆ తర్వాతేమయిందో చూడలేదు". ఎవరు చంపితేనేం, బ్లాక్‌హిల్స్‌కు థీవ్స్‌రోడ్ వేసిన లాంగ్ హెయిర్‌కస్టర్ శకం ముగిసింది. వెంట వచ్చిన సైనికుల్లో ఒక్కరూ మిగల్లేదు. రెనోదళం మాత్రం, తరువాత వచ్చి చేరిన మేజర్ ఫ్రెడరిక్ బెంటీన్ కెవల్రీతో కలిసి, ఒక కొండ చరియలో నక్కి అవకాశం కోసం నిరీక్షించింది. కొండను చుట్టుముట్టిన ఇండియన్లు రాత్రంతా సైనికులను కదలనివ్వలేదు. తెల్లవారి, మళ్లీ కాల్పులు ప్రారంభించాడు. సమాచారం సేకరించటానికి నలువైపులా వెళ్లిన వార్తాహరులు లిటిల్ బిగ్‌హార్న్ వైపు పెద్ద ఎత్తునే సైన్యం తరలివస్తున్నదని తెలిపారు.

అంటే మళ్లీ పోరాటం తప్పదు. నాయకులు త్వరగా సమావేశం ముగించి ఇండియన్లు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోవాలని ఆదేశించారు. తుపాకులెక్కువగా లేవు. ఇటీవల ఆయుధాల వ్యాపారులు అటువైపే రావటం లేదు. తూటాలు అయిదారు రౌండ్లకు మించవు. విల్లంబులతో యుద్ధానికి దిగటం ఆత్మహత్యా సదృశ్యమే. స్త్రీలు వస్తువులు సర్దుకొని బిగ్‌హార్న్ కొండల్లోకి ప్రయాణమయ్యారు.

లాంగ్‌హెయిర్ కస్టర్ పరాజయం, మరణం గురించి తెలిసిన తెల్లవాళ్లు "ఇది అమాయకుల వూచకోత" అన్నారు. ఇండియన్ తెగలన్నింటినీ రూపుమాపాలని కోపంతో రగిలిపోయారు. మొదట, తమకు దగ్గరలో, పశ్చిమానవున్న వాళ్లను శిక్షించాలి. సిట్టింగ్‌బుల్‌నూ, యుద్ధం చేస్తున్న ఇతర తెగలనూ ఏమీ చెయ్యలేరు. అందువల్ల కనిపించిన వాళ్లమీదే కసి తీర్చుకోవాలనుకున్నారు. అంటే రిజర్వేషన్‌లో ఆజ్ఞాబద్ధులైవున్న ఇండియన్లు, పోరాటం చెయ్యనివాళ్ళే ఈ ద్వేషాగ్నికి బలయ్యారు.

❖ ❖ ❖

జూలై 22 నాడు సియో రిజర్వేషన్లన్నీ, షెర్మాన్ మిలిటరీ కంట్రోల్ కిందికి వచ్చాయి. ఇండియన్లను యుద్ధ ఖైదీలుగా పరిగణించారు.

ఆగస్టు 15నాడు, గ్రేట్ కౌన్సిల్ (కాంగ్రెస్), పౌడర్ రివర్ కంట్రీ, బ్లాక్‌హిల్స్ మీద ఇండియన్లు స్వచ్ఛందంగా అన్ని హక్కులూ వదులుకోవాలని ఒక తీర్మానం ఆమోదించింది. (ఇది కాంగ్రెస్ 1868లో చేసిన చట్టానికి (ఒడంబడికకు) వ్యతిరేకం. ప్రభుత్వంతో యుద్ధానికి తలపడి, ఇండియన్లు ఒడంబడికను వుల్లంఘించారని ఒక సాకు చూపారు అధికారులు. ఏ నేరమూ చెయ్యని తమనెందుకు నిందిస్తున్నారో రిజర్వేషన్లలోని ఇండియన్లకు అంతు పట్టలేదు. సిట్టింగ్‌బుల్‌ది కూడా తప్పు కాదు. కస్టర్, రెనోల సైన్యం సియో గ్రామాలను ధ్వంసం చేసినప్పుడే అతడు ప్రతిఘటించాడు. ఆత్మరక్షణ నేరమెలా అవుతుంది?

రిజర్వేషన్ ఇండియన్లను శాంతపర్చటానికీ, అక్కడున్న తెగల నాయకులు, బ్లాక్ హిల్స్‌లో ఉన్న అపార సంపదను తెల్లవాళ్లకు ధారాదత్తం చేస్తున్నట్టుగా సంతకాలు పెట్టటానికి ఒప్పించమనీ, సెప్టెంబర్‌లో గ్రేట్‌ఫాదర్ ఒక కమిషన్‌ను పంపాడు. ఈ కమిషన్ సభ్యులందరూ, ఇదివరలో ఇండియన్ భూముల్ని అపహరించిన దొంగలే. న్యూటన్ ఎడ్మండ్స్, బిషప్ హెన్రీ విపల్, రెవరెండ్ సామ్యుయెల్, డి. హెన్మన్ ఇందులో ముఖ్యులు. రెడ్‌క్లౌడ్ ఏజెన్సీలో బిషప్ విపల్, ప్రార్థనతో సమావేశం ప్రారంభించాడు. ఆ తర్వాత, ఛైర్మన్ జార్జి మెనీ పెన్నీ కాంగ్రెస్ విధించిన షరతులు చదివి వినిపించాడు. చట్టంలో వాడిన భాష, మాటలూ చదువుకున్న వాళ్లకే సరిగ్గా అర్థం కావు. అక్కడేమో, చాలా మంది ఇండియన్లకు ఇంగ్లీష్ కూడా తెలియదాయే. బిషప్ విపల్, దుబాసీల ద్వారా షరతుల్ని, అనువాదం

చేయటానికి ప్రయత్నించాడు.

"రెడ్" సోదరుల పట్ల మాకు ఎనలేని ఆదరాభిమానాలున్నాయి. గ్రేట్‌ఫాదర్ మీకు పంపిన సందేశం వినిపించటానికొచ్చాను. ఇందులోని ఒక్కమాటను కూడా మార్చటానికి నాకు అధికారం లేదు. మీకు సరిపడా దుస్తులూ, ఆహారమూ సప్లై చెయ్యటానికి "గ్రేట్ కౌన్సిల్" కొన్ని షరతులు విధించింది. మొదటిది. బ్లాక్ హిల్స్, మిగతా వుత్తర ప్రాంతాల మీద మీరు అన్ని హక్కులూ వదులుకోవాలి. రెండు : మిస్సోరీ రివర్ మీకు సరిహద్దు గనక, ఆ నదికి ఇటువైపే రేషన్లు మీకు సరఫరా చేస్తారు. ఇక మూడవది: మీ రిజర్వేషన్ల గుండా, బ్లాక్‌హిల్స్ దాకా మూడు రోడ్లు వేయించబోతున్నారు. మీరు అభ్యంతరం చెప్పకూడదు. మీ పట్ల గ్రేట్ ఫాదర్‌కు పుత్ర వాత్సల్యమున్నది. మీ తెగలన్నీ చిరకాలం క్షేమంగా వర్థిల్లాలనే మీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని గ్రేట్ కౌన్సిల్ ఈ నిర్ణయాలు తీసుకుంది. మిమ్మల్నిప్పుడు 'ఎర్ర' వాళ్లంటున్నారు. క్రమంగా మీరు కూడా మాలాగా తెల్లగా మారిపోతారు."

అక్కడున్న శ్రోతలకు బిషప్ విపల్ మాటలర్థం కాలేదు. అన్ని హక్కులూ వదులుకొమ్మంటారు. తమ ప్రాంతాల్లో రోడ్లు వేస్తామంటారు. అధికారుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడమంటారు. ఇండియన్లను రక్షించటమంటే ఇలాగే ఉంటుందా? బ్లాక్‌హిల్స్‌నూ, వేట మైదానాలనూ పోగొట్టుకుని బతకటం సాధ్యమా? తామెక్కడికీ కదలకుండా కొత్త సరిహద్దులు గీస్తున్నారు. బ్లాక్‌హిల్స్‌ను రక్షించుకోవటం అసాధ్యమని తెగల నాయకులకు తెలుసు. అయినా మిస్సోరికీ రిజర్వేషన్లు తరలిస్తామన్నాడు. నిరసన తెలియజేశారు.

"తరలిస్తే మేం చచ్చిపోతాం. అక్కడి మనుషులు మంచి వాళ్లు కారు. అక్కడి విస్కీ కూడా నాసిరకం' అన్నాడు రెడ్‌క్లౌడ్.

'మిస్సోరీలో ఏం మిగిలిందని మేమక్కడికి వెళ్ళాలి? చెట్లు నరికేశారు. ఒక్క వేట జంతువూ లేదు" అన్నాడు నోహార్ట్.

"మేం ఇక్కడికొచ్చి ఆరేళ్లు కూడా కాలేదు. అప్పుడే మళ్లీ తరలిస్తారా? ఇప్పటికి మీరు చేసిన వాగ్దానాలొక్కటీ నిలబెట్టుకోలేదు. కొత్త వాగ్దానాలను ఎలా నమ్మమంటారు? కొన్నేళ్ల క్రితం "ఇక మిమ్మల్నెక్కడికీ వెళ్లమనం" అన్నాడు గ్రేట్ ఫాదర్. ఒడంబడికలు కూడా రాసుకున్నారు. ఇప్పటికి అయిదుసార్లు తరలించారు. మమ్మల్ని ఇకమీద మీ చక్రాల బళ్లలో కుక్కి ఆదేశమంతా తిప్పండి. అప్పటికి మీ కోరిక నెరవేరుతుంది" అంటూ వెటకారంగా మాట్లాడారు మరొక నాయకుడు.

"ప్రభుత్వమూ, కమిషనర్లూ మాకు చేసింది కేవలం ద్రోహం. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వాళ్లను నమ్మం. యుద్ధం ప్రారంభించిందెవరు? మీరా? మేమా? మా దేశానికి మీరొచ్చి మమ్మల్ని వెళ్లగొడతారా? మాకొండలూ, సంపదా అమ్మమని బలవంతం చేస్తారా? మీరు చేస్తున్నది దొంగతనం కాదు. పట్ట పగలు దోపిడీ" అంటూ నిరసన తెలిపాడు

"సెప్టెంబర్ 9 నాడు, కెప్టెన్ అన్సన్ మిల్స్ సైనికులకు ఓగ్లాలాలు, మిన్నెకాంజూల 'అమెరికన్ హార్స్' గ్రామం కనిపించింది. ఇక్కడుంటున్న ఇండియన్లు, గ్రాండ్ రివర్ వద్ద వున్న క్రేజీ హార్స్ క్యాంప్ వదిలి దక్షిణానికి తరలి పోవటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. కెప్టెన్ మిక్స్ వీళ్ల మీద దాడి చేశాడు గాని సియోలు తిరగబడ్డారు. జనరల్ క్రూక్ పంపిన అదనపు బలగాలు రావటం ఆలస్యమైంది."

స్పాటెడ్ టెయిల్.

"మీతో చర్చలు అనవసరం. వాషింగ్టన్ వెళ్లి గ్రేట్ ఫాదర్‌తోనే తేల్చుకుంటాం" అన్నారందరూ. మొత్తం మీద సంతకాలు పెట్టటానికి నిరాకరించారు.

ఇండియన్లకు వారం రోజుల సమయమిచ్చారు కమిషనర్లు. ఫలితం కనిపించలేదు. "1868 నాటి ఒప్పందం అమలు జరగాలంటే మూడింట నాలుగు వంతుల సియోలు సంతకాలు పెట్టాలి. మరి వాళ్లంతా సిట్టింగ్ బుల్, క్రేజీహార్స్‌లతో వుత్తరమైదానాలలో ఉన్నారు" అంటూ అభ్యంతరం చెప్పారు నాయకులు.

"రిజర్వేషన్లలో లేని ఇండియన్లు, మాకు శత్రువులు. మాతో చర్చలు జరపటానికి సిద్ధపడిన వాళ్ళతోనే ఒడంబడిక చేసుకోగలం" అన్నారు కమిషనర్లు. ఈ వాదనతో ఎవరూ అంగీకరించలేదు. "సంతకాలు పెట్టకపోతే, రేషన్లు ఆగిపోతాయని" బెదిరించారు కమిషనర్లు. "ఇలాగే మొండికేస్తే అందర్నీ దక్షిణ ప్రాంతానికి తరలిస్తాం. సైన్యం వచ్చి మీ ఆయుధాలు స్వాధీనం చేసుకుంటుంది.

గత్యంతరం లేదు. బ్లాక్‌హిల్స్ పోయినట్టే పౌడర్ రివర్ కంట్రీ, అక్కడి వేట మైదానాలూ తెల్లవాళ్లు లాక్కున్నామన్నారు. ఇప్పుడు 'రేషన్లు' కూడా ఇవ్వమంటే అందరూ ఆకలితో చస్తారు. దక్షిణానికి పంపేస్తామంటున్నారు. ఆ కొత్త చోట మరెన్ని ఇబ్బందులు ఎదుర్కొనాలో! అక్కడి మనుషులు మరెంత దుర్మార్గులో! తుపాకులూ, గుర్రాలూ లాక్కుంటే అందరూ అనాథలవటం ఖాయం.

మొదట రెడ్‌క్లౌడ్, కొందరు నాయకులు సంతకాలు చేశారు. స్పాటెడ్ టెయిల్ కూడా బలవంతంగా అంగీకరించాడు. ఆ తర్వాత, ఆ కాగితాలు పట్టుకుని, స్టాండింగ్ రాక్, షెయెనీ రివర్, క్రో క్రీక్, లోవర్ బ్రూల్, సాంటీలకెళ్లిన కమిషనర్లు అక్కడి ఇండియన్లను కూడా లొంగదీసుకున్నారు.

అద్భుతశక్తుల నిలయం, బంగారు కొండ, విశాలమైన పైన్ వృక్షారణ్యాలు, బిలియన్ల కొద్దీ నిధినిక్షేపాలు దాటిన 'పాహాసాపా' ఇండియన్ల చేజారి, యునైటెడ్ స్టేట్స్ వశమైన క్రమమిది.

రెడ్‌క్లౌడ్, స్పాటెడ్ టెయిల్ సంతకాలు పెట్టిన నాలుగు వారాల తర్వాత యునైటెడ్ స్టేట్స్ కేవల్రీకి చెందిన నాలుగు కంపెనీలు త్రీ ఫింగర్స్ మెకంజీ (పాలో డ్యూరో కాన్యన్‌లో కియోవా, కొమాంచీలను వూచకోత కోసిన మహానుభావుడు) నాయకత్వంలో ఫోర్ట్‌రాబిన్సన్ నుండి బయల్దేరి ఏజెన్సీ క్యాంపుల దరిదాపులకు చేరుకున్నాయి. వార్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల ప్రకారం రిజర్వేషన్ ఇండియన్ల గుర్రాలూ, తుపాకులూ స్వాధీనం చేసుకోవటం ఇతని బాధ్యత. మొదట, పురుషులందర్నీ అరెస్టు చేసి, టెపీలను సోదా చేసి, ధ్వంసం చేసి, తుపాకులూ, ఇతర ఆయుధాలూ తీసుకొని, గుర్రాలకు కళ్లాలు వేశారు. ఈ గుర్రాల మీద స్వంత వస్తువులు ఫోర్ట్ రాబిన్సన్ దాకా తరలించటానికి స్త్రీలను అనుమతించాడు మెకెంజీ. రెడ్‌క్లౌడ్, ఇతర నాయకులు మాత్రం కాలినడకన చేరుకోవాల్సిందే. ఇక మీ అన్ని తెగలూ, సైనికుల పహారాలో, ఫోర్ట్ రాబిన్సన్‌లో వుండక తప్పదు.

తనకు లొంగిపోయిన ఇండియన్లను మరింత ఏడిపించాలని, తెచ్చిన గుర్రాలను, కిరాయి పానీ (పౌడర్ రివర్ కంట్రీ నుండి సియోలు పారద్రోలింది. వీళ్లనే)లకు బహుమతిగా ఇచ్చాడు మెకంజీ.

పరాజితులైన అమెరికన్ సైనికులు, పగతో రగిలిపోతూ, బ్లాక్‌హిల్స్‌లో కనిపించిన ఇండియన్లందర్నీ విచక్షణారహితంగా చిత్రహింసలకు గురిచేసి చంపారు.

1876 వేసవిలో, దకోటాలోని హార్ట్ రివర్ కంట్రీలో వున్నప్పుడు జనరల్ క్రూక్ సైన్యాలకు ఆహారం కొరత ఏర్పడింది. కొత్త సప్లైలు రాలేదు. గత్యంతరం లేక, బ్లాక్ హిల్స్‌లోని మైనింగ్ క్యాంపుల్లో సహాయం కోసం అర్థించారు సైనికులు.

సెప్టెంబర్ 9 నాడు, కెప్టెన్ అన్సన్ మిల్స్ సైనికులకు ఓగ్లాలాలు, మిన్నెకాంజూల 'అమెరికన్ హార్స్' గ్రామం కనిపించింది. ఇక్కడుంటున్న ఇండియన్లు, గ్రాండ్ రివర్ వద్ద వున్న క్రేజీ హార్స్ క్యాంప్ వదిలి దక్షిణానికి తరలి పోవటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. కెప్టెన్ మిక్స్ వీళ్ల మీద దాడి చేశాడు గాని సియోలు తిరగబడ్డారు. జనరల్ క్రూక్ పంపిన అదనపు బలగాలు రావటం ఆలస్యమైంది. ఇదే అదనుగా, అమెరికన్ హార్స్, మరో నలుగురు యువకులు, పదిహేను మంది స్త్రీలు, పిల్లలు ఆరోగ్య కారణాల వల్ల లోయలో చిక్కుపడిపోయాడు. మిగతావాళ్లు తప్పించుకున్నారు.

ఇంకా వుంది....

కథా నిలయం

మొహమాటం పోగొట్టి... ధైర్యం నింపింది

చందు



గేయ రచయిత 'వనమాలి' చెప్తోన్న కబుర్లు

హ్యాపీడేస్ చిత్రానికి గాను ఉత్తమరచయితగా 'మా' అవార్డు అందుకుంటున్న వనమాలి

సహజంగా నాది సున్నిత మనస్తత్వం. మొహమాటం ఎక్కువ. నా వృత్తి (జర్నలిజం) నాలో మొహమాటాన్నీ, బెరుకుతనాన్నీ పోగొట్టింది. చొరవ నేర్పింది. ధైర్యం నింపింది. జనాల్లో ఎలా కలిసిపోవాలో నేర్పింది. జర్నలిస్టుగా అగ్ర హీరోలను ఒకటి రెండు సార్లు మాత్రమే ఇంటర్వ్యూలు చేశాను. కానీ, నాకిష్టమైన పాటతో సంబంధం ఉన్న సంగీత దర్శకుల్ని, గాయనీగాయకుల్ని, రచయితల్ని కోకొల్లలుగా చేశాను.

ఈ క్రమంలో సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు, కె.వి. మహదేవన్, పుహళేంది, మాధవపెద్ది సత్యం..., రచయితలు ఆరుద్ర, వేటూరి..., గాయనీగాయకులు పి.బి. శ్రీనివాస్, బాలు, లీల, జిక్కీ, ఎల్.ఆర్. ఈశ్వరి, జానకి, సుశీల... వంటి మహానుభావుల అనుభవాలు, అనుభూతులు పంచుకునే అవకాశం దక్కటం నిజంగా అదృష్టం. ఇలా ఒకటిన్నర సంవత్సరంపాటు ఆ ఫీచర్ రాశాను. స్టార్స్‌ని ఇంటర్వ్యూ చేసినా అంత ఆనందం కల్గేది కాదేమో! మంగళంపల్లి బాల మురళీకృష్ణతో ఇంటర్వ్యూ పూర్తయింది. కాఫీ తీసుకుంటారా? అని అడిగారు. వద్దండీ... ఓ పాట పాడండి అని అడిగాను. ఆయన నాకోసం ఓ కీర్తన ఆలపించారు. నా జీవితానికి అంత కంటే ఏం కావాలి.... చాలనుకున్నా.

మా తరం గాయకుడు బాలు గారంటే అభిమానం. ఆయన గాత్రమంటే ప్రాణం. చిన్నప్పటి నుంచీ ఆయన పాటలే ఎక్కువ వినేవాణ్ణి... పాడేవాణ్ణి... కవిత్వం రాయడం మొదలుపెట్టాక, బాలు గారు నా పాట పాడితే బాగుండన్న భావన మనసులో ఎక్కడో ఒక చోట ఉండేది. ఈనాడులో చేరినప్పటినుంచీ సినిమా రిపోర్టర్‌గానే పనిచేశాను. కవిత్వం, సాహిత్యం పట్ల నాకున్న మక్కువ గురించి సహచరులకు బాగా తెలుసు. దీంతో మిత్రుడు శ్రీనివాస్ వాళ్ళ ఊరతనొకరు శరత్‌కుమార్ నటించిన ఓ తమిళ చిత్రాన్ని తెలుగులో డబ్ చేస్తున్నారని తెలిసి నన్ను ఆయనకు పరిచయం చేశాడు. దీనికి రాసిన రెండు పాటలూ మనో, స్వర్ణలత పాడారు. కాకపోతే ఆ సినిమా రిలీజ్ కాలేదు. ఇది జరిగిన ఏడాదికి తోటి జర్నలిస్టు పసుపులేటి రామారావుగారు దర్శకుడు గీతా కృష్ణ గారికి పరిచయం చేశారు. అదే సమయంలో ఆయన ప్రభుదేవా, సిమ్రాన్ జంటగా 'టైం' అనే సినిమా తీస్తున్నారు. ఇళయరాజా సంగీతం. దర్శకుడు ఒక ట్యూన్ ఇచ్చి రాయమన్నారు. అది బాగా నచ్చి ఇంకోటి రాయించారు. ఇంప్రెస్ అయి ఐదు పాటలు రాయించారు. నా పాటను బాలుగారు పాడాలన్న కోరిక ఈ సినిమాతో తీరింది. ఆయనే కాదు... హరిహరణ్, ఉన్ని కృష్ణన్, ఉన్ని మీనన్, సుజాత, స్వర్ణలత, మాల్గాడి శుభ, దేవన్ పాడారు. అప్పట్లో ఎవరెవరు పాపులర్‌గా ఉన్నారో అందరూ ఆ చిత్రానికి ఆలపించారు. బాగా పాపులర్ అయిన 'ప్రేమేనంటావా... ప్రేమేనంటావా... నీకై ఇన్నాళ్ళూ వేచానంటావా...' పాట ఈ చిత్రంలోనిదే. ఈ పాట మీరు రాశారా...! అని ఇప్పటికీ అడుగుతూనే ఉంటారు. అలా సరదాగా 'టైం' పాటలు రాశా.

టచ్‌లో ఉండేవాణ్ణి కాదు

ఒకవైపు ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ... మరోవైపు పి.హెచ్‌డి చేసేవాణ్ణి. సినిమా అవకాశాల గురించి పెద్దగా పట్టించుకోలేదు. మధ్యలో సరదాగా ఒకట్రెండు డబ్బింగ్ సినిమాలకు రాశాను. 2001లో వృత్తి రీత్యా హైదరాబాద్ బదిలీ అయ్యా. ఇక్కడికొచ్చాక 'శివ పుత్రుడు' చిత్రంలో అన్ని పాటలూ రాసే అవకాశం వచ్చింది. 'చిరుగాలి వీచెనే... చిగురాశ రేపెనే...' పాట పెద్ద హిట్ అయింది. సంగీత దర్శకుడు ఆర్.పి పట్నాయక్ ఆలపించారు. ఓ మంచి పాట పాడానని ఆయన ఇవ్వాల్టికీ చెప్పుకుంటారు. ఈ పాట పెద్ద హిట్ అయినా మణిగోపాలే వనమాలి అని ఎవ్వరికీ తెలీదు. ఎందుకంటే... నేను పని చేసిన ఆర్గనైజేషన్‌లో కొన్ని పాలసీలుండేవి. ఉద్యోగం తప్ప వేరే యాక్టివిటీస్‌లో ఇన్వాల్వ్ కాకూడదు. ఈ కారణంగా వనమాలి పేరుతో పాటలు రాశాను. రచయితగా కెరీర్ మలచుకోవాలని, పాటలు రాసి నాలుగు డబ్బులు సంపాదించుకోవాలని నేనెప్పుడూ ఆలోచించ లేదు. వృత్తిని అడ్డం పెట్టుకుని పది పాటలు రాసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఎప్పుడూ భావించలేదు. నాకు మొహమాటం ఎక్కువ. 'టచ్‌లో ఉండండి' అనే మాట సినిమా ఫీల్డ్‌లో ఎక్కువగా వినిస్తుంది. సీనియర్లు, ఎంతటి లబ్దప్రతిష్టులైనా అవకాశాల కోసం ఫోన్లు చేసి అడుగుతున్న సందర్భాలున్నాయి. అడగకపోతే పట్టించుకోని పరిస్థితి. నేను కాదంటే పది మంది రాయడానికి రెడీగా ఉంటారు. బాగా రాస్తారా? లేదా? అన్నది తర్వాత సంగతి. మొహమాటంతో టచ్‌లో ఉండేవాణ్ణి కాదు. ఎవరన్నా పిలిస్తే రాయడం... లేదంటే నా జాబ్ నాకుండేది. నా జీతం నాకొస్తుందిగా అనుకునేవాణ్ణి.

'నోట్‌బుక్' సినిమాలో అన్ని పాటలూ నేనే రాశాను. దీనికి మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ డైరెక్టర్. 'హ్యాపీ డేస్' సినిమాకు మిక్కీ సంగీతం అందించారు. మిక్కీ నన్ను శేఖర్ కమ్ములకు పరిచయం చేశారు. అప్పటికి ఆయనకు నాపై ఎలాంటి అభిప్రాయం లేదు. బాగా రాస్తాననిగానీ... రాయననిగానీ... ఎలాంటి ఇంప్రెషన్ లేదు. సరే... ట్రై చేద్దాం అన్నారు. సన్నివేశం చెప్పి, ట్యూన్ ఇచ్చారు. శేఖర్ కమ్ముల తన గత చిత్రాలకు ('ఆనంద్', 'గోదావరి') ఉద్దండులైన వేటూరిగారితో పాటలు రాయించుకున్నారన్న టెన్షన్ కూడా ఉంది. నాలుగు రోజులు కిందామీదా పడి పాట రాసి తీసుకెళ్ళాను. శేఖర్ కమ్ములకు బ్రహ్మాండంగా నచ్చింది. నమ్మకం కలిగింది. అలా ఒక దాని తర్వాత ఒకటి... మొత్తం నాలుగు పాటలు రాయించారు. 'అరెరె... అరెరె...మనసే జారె...' పాటలకు ఉత్తమ గేయ రచయితగా 'మా' టీవీ అవార్డు అందుకున్నాను.

(మరిన్ని కబుర్లు వచ్చేవారం)

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

కుటుంబం గురించే ఆలోచన

నా వయస్సు 23 సంవత్సరాలు. నేను ప్రస్తుతం బి.ఇ.డి. ఫిజిక్స్ చేస్తున్నాను. నేను పది మందితో కలిసి మాట్లాడలేకపోతున్నాను. నాకు కాలేజీకి వెళ్ళాలనిపించటం లేదు. నేను ఎప్పుడూ డల్‌గా ఉంటానని మా ఫ్రెండ్స్ చెబుతుంటారు. అప్పుడు నాకు చాలా బాధేస్తుంది. నాకు ఏమి చేయాలో తోచటం లేదు. బాధ్యత మొత్తం నా మీదనే ఉంది. చదువుపై ఏకాగ్రత కుదరడం లేదు. ఎప్పుడూ కుటుంబ పరిస్థితుల గురించి ఆలోచిస్తాను. కావున దయచేసి నా సమస్యకు పరిష్కార మార్గాలు తెలుపగలరు?

ప్రశాంత్, నల్గొండ.

మాట్లాడటానికి భయపడే వ్యక్తి పబ్లిక్ స్పీకర్ కావడమంటే అదేదో గొప్ప వరంలా భావిస్తారు. అది సామాన్యులకు వంటబట్టే కళ కాదని ఒక దురాభిప్రాయానికి వచ్చేస్తుంటారు. దానితో విశ్వాసం మరింతగా దిగజారి పోతుంది. సాధారణంగా నలుగురితో మాట్లాడడం అనే ప్రక్రియ వస్తే చాలు ఎక్కడైనా, ఎలాగైనా సరే అద్భుతంగా మాట్లాడవచ్చు. ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు వారిని కాస్త శ్రద్ధగా పరిశీలించండి. సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకుంటే చక్కగా మాట్లాడ గలుగుతారు. పరిశీలన పెంచుకోండి... మాట్లాడడం మొదలు పెట్టండి. కుటుంబ సమస్యలనేవి ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. వాటిని పక్కన పెట్టి మీ చదువు మీద దృష్టి పెట్టి చదవండి.

ముక్కు మీద కోపం

నా వయస్సు 30 సంవత్సరాలు. నాకు కోపం ఎక్కువ. భర్త పిల్లలను కూడా విసుక్కుంటాను. దానితో చాలా డల్‌గా అనిపిస్తుంది. సలహా చెప్పగలరు?

అను, కావలి.

మీ చుట్టూ వున్న వ్యక్తులు మీరు అనుకొన్న స్థాయిలో ప్రవర్తించకపోవడం వల్ల కోపం వస్తుంది. లేదా మీరు తీసుకునే ఆహారం... లైంగిక జీవితం... సరిగ్గా లేకపోయినా మీరు కావాల్సిన వ్యక్తుల నుంచి ప్రేమాభిమానాలు, ఆదరణ కరువవ్వడం వల్ల బాగా కోపం రావచ్చు. ఈ కారణాలు ఏమన్నా ఉన్నాయేమోనని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. చనువు వున్న వారి దగ్గరే జాగ్రత్తగా ఉండండి. కూల్‌గా,

స్పోర్టివ్‌గా వుండండి. మధ్యవర్తిగా ఆలోచించండి. ఖండించాలని చూడకండి. వాయిదా వేయండి. ధ్యానం యోగాసనాలను క్రమం తప్పకుండా చేయండి. మీ కోపాన్ని అదుపు చేసుకోవడం వల్ల మీలో అంతులేని ఆత్మబలం ఏర్పడి మీరు మానసికంగా మరింత దృఢమైన వ్యక్తిగా మారతారు.

టెస్ట్‌లో సెలెక్ట్ అవుతానా!

నేను పోయిన సంవత్సరంలో కానిస్టేబుల్ టెస్ట్‌లో ఫిజికల్‌గా సెలెక్ట్ అయ్యాను. కాని మార్కులు తక్కువ కారణంతో జాబ్ మిస్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ నోటిఫికేషన్ రానుంది. ప్రస్తుతం ఫైనాన్స్ కంపెనీలో జాబ్ చేస్తున్నాను. ఇప్పుడు ఒకటే భయం, లాస్ట్ ఇయర్ ఖాళీగా ఉండి, కష్టపడితే రాలేదు. చదవగలనా, రైటింగ్‌లో, ఎక్కువ మార్కులు సాధించగలనా? అనీ ఒకటే భయంగా వుంది. దీనికి తగు పరిష్కారం తెలుపగలరు.

కిరణ్, మర్రిపల్లి.

నీ మీద నీకు నమ్మకం పెంచుకుంటే విజయానికి చేరుకుంటావు. నిన్నటి అపజయమే రేపటి మీ విజయం. కాబట్టి నీవు రాసిన పరీక్షలో ఫెయిల్ అవటం పట్ల అవగాహన పెంచుకో. వ్యక్తిత్వ వికాసంలో ఇది ఒక నూతన దృక్పథం. వైఫల్యం లేకుండా విజయం లేదు. కాబట్టి వైఫల్యంపై మీరు చేసుకునే విశ్లేషణ వల్ల మీ బలం మరింతగా పెరుగుతుంది. మీలోని బలహీనతలు, లోపాలు తగ్గిపోతాయి. మీరు ఎంచుకున్న లక్ష్యం పట్ల, విలువల పట్ల ఒక ఖచ్చితమైన అంచనా ఏర్పరుచుకోండి. ప్రతి రోజు కొంత సమయం మీ పరీక్షకు సంబంధించినవి చూచి రాయడం అలవాటు చేసుకోండి. తక్కువ సమయంలో ఎక్కువగా విషయాలను రాసేందుకు ప్రయత్నించండి. పరీక్ష బాగా రాస్తున్నట్లు బాగా రాసినట్లు ప్రతి రోజు ఊహించుకోండి. ఊహ అనేది స్పష్టంగా వాస్తవంగా వుండాలి. ఓటమికి ఒకే ఒక మార్గం వుంటుంది. గెలుపొందడానికి అనేక మార్గాలుంటాయి. మీ గెలుపు మార్గాలను అన్వేషించి దానికి తగిన విధంగా ప్రిపేర్ అవ్వండి. సాధన దిశగా పయనిస్తే మీరు అనుకున్న విధంగా విజయం సాధిస్తారు. ఆల్ ది బెస్ట్.



ఐస్ క్రీమ్ కావాలంటే...



చూసి గియ్యండే



ఆరు తేడాలు ఏంటబ్బా...



బుజ్జాయిలూ... ఈ రెండు బొమ్మల్లో ఆరు తేడాలున్నాయి. మీరు వాటిని చిటికెలో కనిపెట్టాలి. మరి రెడీనా!

జవాబులు:
1. గోడమీద నిలబడిన పాప జడ
2. ఇంటి కప్పు మీద నిలబడిన పక్షి తోక
3. బకెట్ నుంచి కారుతున్న పెయింట్
4. బంతి డిజైను
5. గోడ మీద సరిగ్గా కుక్క వెనక రంధ్రం
6. కుక్క ముక్కు

కనిపెడతారా!

S	A	L	L	Y
U	E	M	I	M
E	J	A	N	A
M	A	N	D	Y
S	A	R	A	H
E	L	I	Z	P

SUE SALLY LINDA
SARAH MANDY JAN
AMY LIZ ANN

చుక్కల్లో దాగిన చిలిపి ఎవరో!





నేనెవరినబ్బా....

ఇదిగో పిల్లలూ ఇక్కడ బొమ్మలో పెద్దగా కనిపిస్తున్న జంతువుని నేనే. కాకపోతే నాకు ఈ మధ్య మతిమరుపు వచ్చిందర్రా! నా పేరేంటో మర్చిపోయాను. కానీ నాకు చీమలంటే చాలా చాలా ఇష్టం. నా ఆహారం కూడా అదే. సరే అసలు విషయానికి వచ్చేద్దాం. మీరే నా పేరు చెప్పాలి. కావాలంటే ఒక క్లూ కూడా ఇస్తాను. ఇదిగో నా కింద వస్తువులుగానీ, ప్రాణులుగానీ, తినుబండారాలుగానీ 8 వున్నాయి. ఆంగ్లంలో వాటి తొలి అక్షరాలన్నీ వరుసగా రాస్తే నాపేరు వస్తుంది. ఇప్పుడు కనుక్కుంటారా!

జవాబు: anteater

రంగులు పులిమేద్దాం



మా పేర్లేంటో చెప్పుకోండి

ఇదిగో నేస్తాలూ ఇక్కడ ముగ్గురు అమ్మాయిలు వున్నారుకదా. వారి పేర్లేంటో మీరు చెప్పాలి. అందుకు...ఒక తమాషా క్లూ వుంది. ఆ అమ్మాయిల కింద కొన్ని బొమ్మలున్నాయి. వాటి పేర్లను ఆంగ్లంలో వరుసపెట్టి రాస్తే సరి. కాకపోతే...అక్కడ ఆ వస్తువు కింద కొట్టేయవలసిన అక్షరాలను మీరు కూడా కొట్టేయండి. చేర్చవలసిన అక్షరాలను చేర్చండి. అంతే పాప పేరు వచ్చేస్తుంది. ప్రయత్నించి చూడండి.

జవాబు: 1. barbara 2. catherine 3. julian

కాకర్లమూడి విజయ్

బండిరా.. పొగ బండిరా.... చుక్ చుక్ బండి

రైలు. ఇది లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టం. కష్టపడి ఊహించినా, ఆ ఊహాప్రపంచంలో ఏదో లోపం ఉన్నట్టే ఉంటుంది. ఎందుకో తెలీదు కానీ చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకూ అందరికీ రైళ్లంటే తెలీని ఆకర్షణ, ఇష్టం. రైలు ప్రయాణం మన జీవితాలలో అవ్యక్తానుభూతుల్ని నెమరు వేసుకోవడం కొరకు జరిగే కార్యక్రమంలా ఉంటుంది. రైలు ఎక్కే దగ్గర నుండి దిగిపోయే వరకు ఆ ప్రయాణాలు ఎన్నో జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తాయి. గుర్తుండేలా చేస్తాయి. రైలు కిటికీ చువ్వలపై ఆన్చిన చెయ్యికి వాల్చిన తలకు తాకే గాలులు, దగ్గరవన్నీ వెనక్కి వెళ్తూ, దూరానున్నవి మన తోటే వస్తూ అదోరకం గమ్మత్తుని అందిస్తాయి. లయబద్ధంగా వినబడే పట్టాలపై చక్రాల చప్పుడు (అదెప్పుడూ రైళ్లకే ప్రత్యేకం) జోకొడ్తున్నట్టూ, అప్పుడప్పుడూ వినిపించే ఇంజను కూత ఆలోచనలకి మేల్కొలుపు పలుకుతున్నట్టూ భలేగా ఉంటుంది. తోటి ప్రయాణికులు నేస్తాలౌతారు. అడపాదడపా వచ్చే కాఫీ, టీ, 'టైంపాస్ పల్లీ బఠానీలు' ఆప్తమిత్రులౌతాయి. దూరంగా కుంగే సూర్యుడూ, కుంగిన సూర్యుడు చిన్ని ముక్కలై పోయాడా అనిపించే నక్షత్రాలూ, ఊళ్ల పొలిమేరల్లో తూగుతూ సాగే రైల్లోంచి చూస్తుంటే "ఊళ్లకు ఊళ్లే వెనక్కెళ్లిపోవడం అనుభవించవలసిన దృశ్యం. వంపు తిరిగే పట్టాలపై వెనక పెట్టెల్లోంచి ముందున్న ఇంజన్ని చూడ్డం మనలోని చిన్నతనాన్ని పైకి తన్నే ఘటన. అసలు రైలు ప్రయాణం ఖరీదైన కారులో కూడా అనుభవానికి రాని సౌఖ్యం. అది రెండ్రోజుల దీర్ఘ ప్రయాణమే కానీయండి. అరగంటలో గమ్యాన్ని చేర్చే ప్రయాణమే కానీయండి రైలు శైలే వేరు. అలాంటి రైలు మొట్ట మొదటి సారిగా మన దేశంలో నడిచింది ఎప్పుడనుకుంటున్నారు? 1853, ఏప్రిల్ 16న. ఈ సందర్భంగా కూ చుక్‌చుక్ బండి గురించిన విశేషాలు మీ కోసం.....

అసలు రైలే లేని కాలంలో కూడా పట్టాలు (Rail) ఉండేవి. బొగ్గు గనుల నుండి బొగ్గును పట్టాలమీదైతే సులభంగా తరలించవచ్చని అప్పట్లో పట్టాలపై (చెక్కవే!) వ్యాగన్లను నడిపేవారు. ఇది 1550ల మాట. మనం రైళ్ళని రైళ్లంటున్నాం గానీ అసలు రైళ్లంటే పట్టాలే! వాటిపై నడిచే రైళ్లని ట్రెయిన్లు అంటాం. రైల్లో, ట్రెయిన్లో గానీ, రైలింజను ఒక అద్భుతమైన యంత్రం.

ఈనాడు ఎన్నో రకాల రైలింజన్లున్నాయి కానీ, ఆవిరితో నడిచే ఇంజను మాత్రం ఇప్పటికీ ప్రత్యేకమే! దానినే మనం బొగ్గు ఇంజను అంటాము. విశేషమేమిటంటే, అసలు బొగ్గుతో నడిచే రైలింజను కనిపెట్టిన దేశమే దాని వాడకం దాదాపు సంపూర్ణంగా నిలిపి వేస్తే, మన దేశంలోనే అక్కడక్కడా ఆ ఇంజన్లు ఇప్పటికీ వాడకంలో ఉన్నాయి, కనువిందు చేస్తున్నాయి.

మొట్ట మొదటి రైలు

ముందుగా చెక్కబద్దీలు, ఆపై ఇనుప బద్దీలు తగిలించిన





చెక్కబద్దీలపై ఆవిరితో నడిచే రైలును నడిపిన ఘనత బ్రిటన్‌కే దక్కుతుంది. స్కాట్‌లాండ్‌కు చెందిన జేమ్స్‌వాట్ ఆవిరి యంత్రాన్ని కనిపెట్టాడనీ, దాని వల్లనే రైలింజను రూపకల్పన సాధ్యమైందని తెలిసిన విషయమే. కానీ ప్రయోజనకరంగా ఉండే ఆవిరి లోకోమోటివ్‌ని కనుగొన్న వ్యక్తి రిచర్డ్ ట్రెవిథిక్. ఈ అసమాన ప్రతిభావంతుడైన ఆవిష్కర్త ఈ గణనీయమైన ఆవిష్కరణను 1804లో చేసి చూపించాడు. అప్పటి నుండి రిచర్డ్ రూపొందించిన ఇంజను దక్షిణ వేల్స్‌లోని ఒక బొగ్గు గని నుండి 25 మెట్రిక్ టన్నుల బొగ్గును అవలీలగా మోసేది! అయితే ప్రపంచంలో తొట్టతొలి ప్రయాణీకుల రైలు మాత్రం 1825లో ప్రయాణించింది. అందుకు కారణభూతుడైన వ్యక్తి జార్జి స్టీఫెన్‌సన్ అనే ఇంజనీరింగ్ మేధావి. 'లోకోమోషన్' అనే పేరుతో తయారైన రైలింజను ఆ సంవత్సరం ఇంగ్లండులోని స్టాక్‌టన్, డార్లింగ్‌టన్ మధ్య గంటకు 24 కి.మీ. వేగంతో, ప్రయాణీకులను తీసుకుని కదిలింది.

రాకెట్ రైలింజన్

మరో నాలుగేళ్లకి జార్జి, తన కుమారుడితో కలిసి రూపొందించిన 'రాకెట్' రైలింజన్ల పోటీల్లో నెగ్గింది. 'రాకెట్' రెండు గంటల్లో 20 మెట్రిక్ టన్నుల బరువును 56 కిమీ దూరం లాగగలిగింది. ఈ దూరంలో అది గంటకు 38 కిమీ వేగాన్ని అందుకోగలిగింది కూడా! వెల్లింగ్టన్ డ్యూక్ 1830లో లివర్‌పూల్, మాన్చెస్టర్ రైల్వేని ప్రారంభించినపుడు ఇదే ఇంజన్‌ని వాడారు. బహుశా ఈ సంఘటనే ప్రపంచాన్ని రైల్వేలపై నడిపిన తొలి ఘటన అనుకోవచ్చు. దీని తరువాత స్టాక్ టన్-డార్లింగ్‌టన్ మార్గంలో ప్రయాణీకులను తీసుకెళ్ళడానికి మళ్లీ గుర్రపు బగ్గీలనే వాడడం ప్రారంభించి, బొగ్గు రవాణాలకు మాత్రం ఆవిరి ఇంజన్‌ని వాడటం కొనసాగించారు.

ఆవిరి ఇంజన్

దాదాపు ఇదే సమయంలో అటు అమెరికాలో మొట్ట మొదటి ఆవిరి ఇంజనుని బాల్టిమోర్ -ఓహియో మార్గంలో వాడారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ అమెరికన్ ఆవిరి రైలింజను పేరు టామ్ థంబ్- ఒక గుర్రంతో పోటీపడి గెలవలేకపోయింది! దాంతో 1831లో దక్షిణ కారొలీనాలో వాడిన 'బెస్ట్ ఫ్రెండ్ ఆఫ్ ఛార్లెస్టన్' అనే స్టీమ్ ఇంజను మొట్ట మొదటి ప్రయాణీకులను తీసుకువెళ్లే రైలింజనుగా నమోదైంది. ఆనాటి రైలింజన్లు 2.5 నుండి 5.5 టన్నుల బరువుండి, కొద్ది మంది ప్రయాణీకులను మోయగలిగేవి. ప్రస్తుత ఇంజన్లు 650 టన్నుల పైచిలుకు బరువుండి 200 పై చిలుకు బరువైన బోగీలను అవలీలగా లాగేయగలవు!

స్టీఫెన్‌సన్ దూరదృష్టి

జార్జి స్టీఫెన్‌సన్ 1781లో న్యూకాసిల్ దగ్గర్లో ఉన్న వైలామ్‌లో జన్మించాడు. జార్జి తన ఎనిమిదవ ఏట బొగ్గుగనిలో కూలికి వెళ్ళాడు. పద్దెనిమిది ఏళ్ళు వచ్చినా అతనికి చదవడం, రాయడం రాలేదు. అయినా సాయంకాలం పాఠశాలలో చేరి, ఒక సంవత్సరం తరువాత తన సంతకం నేర్చుకున్నాడు. అయితే అతనికి యంత్రాలంటే పిచ్చి. తన యజమానితో బొగ్గును మోసుకెళ్లే కొత్త వాహనాన్ని చేస్తానని చెప్పి, రెండేళ్లు కష్టించి మొత్తానికి ఒక లోకోమోటివ్‌ను రూపొందించాడు. ఇది జరిగింది 1814లో ఆ లోకోమోటివ్‌కి బ్లూకర్ అని పేరు పెట్టాడు. 8 పెట్టెల్లో 30 టన్నుల బొగ్గుతో గంటకు 4 మైళ్ల వేగం ప్రయాణం చేసింది బ్లూకర్. అయినా ఆ రోజుల్లో ఇది ఖరీదైన వ్యవహారం కావడంతో పెద్దగా ఆదరణ పొందలేదు. కానీ దేశం రైలు మార్గాలను నిర్మిస్తే, రైలు మార్గాలు దేశాన్ని నిర్మిస్తాయన్నది స్టీఫెన్‌సన్ విశ్వాసం.

అదే విశ్వాసంతో, ఏనాటికైనా ప్రజలకు ఉపయోగపడే ఆవిరి ఇంజన్‌ని తయారు చేయాలని తీర్మానించుకున్న స్టీఫెన్‌సన్ తన ప్రయత్నాలు మానలేదు. స్టాక్‌టన్ నుండి డార్లింగ్‌టన్ వరకు ప్రయాణీకులను చేర వేయడానికి రైలు మార్గం నిర్మించే ప్రతి పాదనను బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన తరువాత స్టీఫెన్‌సన్‌కే ఆ బాధ్యత అప్పగించబడింది.



దీన్ని సవాలుగా తీసుకున్న జార్జి రాత్రింబవళ్లు కష్టపడి, 59 గుర్రాలు లాగే శక్తితో సమానమైన పని చేయగలిగే ఒక ఇంజనుని తయారు చేశాడు. ఆ ఇంజనే 'లోకోమోషన్'. అది 1825లో, పదిమైళ్ల పొడవున్న రైలు



మన రైల్వే ప్రస్థానం

భారతదేశపు అభివృద్ధి పథాన్ని మార్చి కొత్త గతి నిర్దేశం చేసింది రైల్లే! 1832లోనే భారతదేశంలో రైలు మార్గాన్ని వేయాలన్న ఆలోచన వచ్చింది. కారణాంతరాల వల్ల ఆ ప్రణాళిక పట్టాలెక్కలేదు. 1844లో అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ హార్డింగ్ ప్రైవేటు సంస్థలు రైల్వే వ్యవస్థ నెలకొల్పడానికి అనుమతించాడు. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ప్రైవేటు వారికి ఈస్ట్ ఇండియా కంపెనీ తన తోడ్పాటునివ్వాలని కూడా నిర్ణయించాడు.

1842, సెప్టెంబర్ 22న ఛార్లెస్ బ్లాకర్ విగ్నోల్స్ అనే బ్రిటీష్ ఇంజనీరు తన ప్రణాళికను సమర్పించాడు. 1845 కల్లా ఈస్టిండియన్ రైల్వే కంపెనీ కలకత్తా నుండి గ్రేట్ ఇండియన్ పెనిన్సులార్ రైల్వే బొంబాయి నుండి పనులు చేపట్టాయి.

భారతదేశంలో మొట్ట మొదటి రైలు 22, డిసెంబర్ 1851న రూర్కీ నుండి నిర్మాణ సామాగ్రిని లాగింది. తొలి ప్యాసింజరు రైలు16, ఏప్రిల్ 1853న బొంబాయిలో వాడీబందర్-థానేల మధ్య నిర్మించిన రైలు మార్గంపై 57 నిమిషాల పాటు ప్రయాణించింది.

1832లో మద్రాసు నుండి బెంగుళూరు వరకూ రైలు మార్గాన్ని నిర్మించాలన్న ప్లాను అమలు కాకపోయినా దాదాపు దశాబ్దాల తరువాత భారతదేశంలో రైలు కల సాకారమైంది. రాబర్ట్ మైట్లాండ్ అనే ఇంజనీరు ఆధ్వర్యంలో 1857 నుండి దేశంలో రైల్వేల వ్యాప్తి ప్రారంభమైంది. 1870లో అతను అప్పటికి ఉన్న రెండు సంస్థల రైల్వేలను కలిపివేశాడు. ఆనాటికి మొత్తం 6,400 కిమీ రైలు మార్గం నిర్వహణలో ఉంది. 1880 కల్లా అది 14,500 కిమీ వరకు విస్తరించింది.1895వ సంవత్సరంలో భారతదేశంలోనే ఆవిరి ఇంజన్ల తయారీ ప్రారంభమైంది. 1901 కల్లా రైల్వేలు లాభాలనార్జించడం ప్రారంభించాయి. 1907లో అన్ని రైల్వే కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే మొదటి ప్రపంచ యుద్ధం తరువాత రైల్వే వ్యవస్థ కుదేలైంది. 1920లో 60000 కిమీకు పెరిగిన రైల్వేల నిర్వహణకు ప్రభుత్వ ఖజానా నుండి సొమ్ము అవసరం లేకుండా రైల్వేలను వేరు చేశారు. మళ్లీ రెండవ ప్రపంచ యుద్ధం రైల్వేలపై దుష్ట ప్రభావాన్ని చూపింది.

మన దేశానికి స్వాతంత్ర్యంతో బాటు నష్టాలతో ఉన్న రైలుమార్గాలు సంక్రమించాయి. పైగా అప్పటికే 40 శాతం రైలు మార్గాలు పాకిస్తాన్ గుండా ఉండేవి. దాంతో వాటిని మళ్లీ వేరే మార్గానికి మళ్లించవలసి వచ్చింది. ఇప్పుడున్న రైలు మార్గాలలో దాదాపు 80-85 శాతం స్వాతంత్ర్యానికి పూర్వం నిర్మించినవే కావడం విశేషం. స్వతంత్ర భారతదేశంలో 42 వేర్వేరు రైల్వే వ్యవస్థలుండేవి. వాటిలో 31 వ్యవస్థలు స్థానిక రాజులవే. వీటన్నిటినీ కలిపి ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి, దానికి 'భారతీయ రైల్వే' అని పేరు పెట్టారు.

1952లో ఆరు జోన్లుగా మొతం రైలుమార్గాలను విడగొట్టారు. ఇప్పుడు 16 జోన్లున్నాయి. 1985 కల్లా ఆవిరి ఇంజన్లు తప్పించబడ్డాయి. డీజిలు, విద్యుత్ ఇంజన్లు పట్టాలెక్కాయి. 1987లో కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ ప్రారంభమైంది. 1995లో మొత్తం రైల్వే రిజర్వేషన్ కంప్యూటరీ కరణ జరిగింది. ఈనాడు భారతీయ రైల్వే 60000 కిమీ పై చిలుకు విస్తరణతో దేశాన్నంతా ఏకం చేసింది.

ఇంకా నడిచే పొగబండ్లు

నీలగిరి మౌంటెయిన్ రైల్వే

భారతదేశంలో అతి పురాతనమైన కొండప్రాంత రైలు మార్గం. దీనిని 1899లో ప్రారంభించారు. అప్పట్లో ఇది మద్రాస్ రైల్వే కంపెనీ కింద ఉండేది. ప్రపంచంలో ఇంకా ఉపయోగంలో ఉన్న ఆవిరి ఇంజన్లను వాడే రైల్వేలలో ఇది ఒకటి.

డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే

ఇది అచ్చంగా బొమ్మ రైలులాగే ఉంటుంది. 1879-81 మధ్యలో నిర్మించిన ఈ 86 కి.మీ పొడవు మార్గం సిలిగురి-డార్జిలింగ్‌ల మధ్య ఉంటుంది. ఇక్కడా 'పొగబండే' నడుస్తుంది.

మాథెరన్ హిల్ రైల్వే

మహారాష్ట్రలోని ఈ మార్గం 1901-07 మధ్య నిర్మించబడింది. 20 కిమీ మార్గం ఎక్కువగా అరణ్య మధ్యలో నుండి సాగుతుంది. పశ్చిమ కనుమల దగ్గర నెరాల్- మాథెరాన్ మధ్య ఈ మార్గం ఉంది. ఇక్కడా పొగబండి ఉంది.

మార్గంపై తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించింది. దాన్ని స్వయంగా జార్జే నడిపాడు. ఆరు బోగీల్లో బొగ్గు, 21 బోగీల్లో ప్రయాణీ కులు, ఒక బోగీలో కంపెనీ డైరక్టర్ల కుటుంబ సభ్యులూ, చివరి ఆరు బోగీల్లో బొగ్గు... ఇలా 34 బోగీలతో రైలు బయలుదేరింది. అప్పుడప్పుడూ గంటకు 10-12 మైళ్ల వేగంతో నడిచే ఆ 'కొత్త' వింతని చూడటానికి జనాలు తండోప తండాలుగా చేరారు. కొంత మందైతే నడుస్తున్న రైలులో ఎక్కేశారు కూడా! తిరుగుప్రయాణంలో బొగ్గు బోగీల బదులు మరిన్ని ప్రయాణీకుల పెట్టెల్ని తగిలించారు.


స్టీఫెన్‌సన్

దట్టమైన పొగ వదులుతూ, భీకరంగా బుసకొడుతూ ఆవిరి ఇంజను రైలు పట్టాలపై పరిగెడుతుంటే ప్రజలు ఆనందాశ్చర్యాలతో తలమునకల య్యారు. రెండు గమ్యాల మధ్య దూరం తగ్గింది. రవాణా వేగం పెరిగింది. ప్రజలకు సరికొత్త యంత్రం మంత్రం చేతికందింది. కొత్త యుగం ప్రారంభమైంది.

ఆ తరువాత తరువాత నౌకాయానాన్ని వ్యాపారంగా చేస్తున్న వాళ్లు జార్జిపై బురదజల్లారు. ఆందోళనలు చేశారు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వం



అతనిపై న్యాయ విచారణ కూడా జరపడానికి సిద్ధమైంది. జార్జిపై ఆరోపణ లేంటి? వేగంగా రైలు పరిగెడుతుంటే దుర్ఘటనలు ఎక్కువగా జరుగుతాయి. ఆవులు పాలివ్వవు. గర్భిణీలకు గర్భస్రావమౌతుంది. ఇంజన్ నుండి వచ్చే వాయువులు చెట్లనీ, జంతువులనీ చంపేస్తాయి.

జార్జి ఎంత వాదించినా వ్యతిరేకుల్ని తట్టుకోలేక రైల్వే బిల్లుని ఉపసంహరించుకోవలసి వచ్చింది. అయినా జార్జి తన పని మానలేదు. 1862లో మళ్లీ కొత్త బిల్లు ప్రవేశపెట్టగానే దానిని బలపర్చే వారు చాలా మందే ఉన్నారు. కొత్త రైలు మార్గంలో నడపడానికి జార్జితో బాటు ఇతరులకూ ఇంజను రూపొందించే అవకాశం ఇవ్వాలని ఒక బహిరంగ పోటీ పెట్టారు. ఆ పోటీకి నాలుగు నమూనాలు వచ్చాయి. నాలుగు ఇంజన్లు తయారవ్వడమే రైలు పట్ల పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తుంది. ఆ పోటీలో చివరికి స్టీఫెన్‌సన్ రూపొందించిన 'రాకెట్' నెగ్గింది. ఒక విధంగా రైలింజను నెగ్గింది. 1830, సెప్టెంబర్ 15న మాంచెస్టర్ - లివర్ పూల్ రైలు మార్గం వాడుకలోకి వచ్చింది. దురదృష్టవశాత్తు, తొలి రైలు ప్రమాదమూ ఆ రోజే జరిగింది. ఈ రైలు మార్గం బిల్లుకు మద్దతుగా నిలిచిన విలియం హస్కిసన్ 'రాకెట్' తగిలి, ఆ తరువాత మరణించాడు. అయినా రైలు అభివృద్ధిని ఏ ప్రమాదాలూ ఆపలేక పోయాయి. 1948లో స్టీఫెన్‌సన్ చనిపోయాడు. ఆ తరువాత కూడా అన్ని దేశాల్లో బ్రిటన్‌లో తయారైన రైలింజన్లే వాడకంలో ఉండేవి.

విభిన్న ఇంజన్లు

డీజిల్ ఇంజన్లు : ఇవి మనకి తెలిసిన డీజెల్ మోటార్ల సూత్రం పై పనిచేస్తాయి. ఇవి ఆవిరి యంత్రాలకంటే కాస్త మెరుగైనవి.

డీజిల్- విద్యుత్ ఇంజన్లు : ఇవి చాలా సాధారణంగా కనిపించేవి. డీజిల్ ద్వారా ఒక జనరేటర్‌ని నడిపి, తద్వారా విడుదలయ్యే విద్యుత్‌తో రైలుని నడిపిస్తారు.

విద్యుత్ ఇంజన్లు : రైలు పైన సమాంతరంగా సాగే విద్యుత్ తీగెల నుండి విద్యుత్‌ను గ్రహించి నడుస్తాయి.

స్టీమ్ ఇంజన్ 799 : న్యూ జల్పాయ్ గురి నుండి డార్జిలింగ్‌కి వెళ్లే మూడు బోగీల రైలు ఒక అద్భుతం. చిన్న ఆవిరియంత్రంతో, నారోగేజ్‌లో ప్రయాణిస్తుంటే అత్యంత సుందర దృశ్యకావ్యం కళ్ల ముందు సాక్షాత్కరించ బడుతుంది. ఇటువంటి ఇంజన్లను 1892-1927 మధ్య కాలంలో నిర్మించే వాళ్లు. హిమపర్వత ప్రాంతంలో 2000 మీటర్ల దూరం ప్రయాణించడానికి ఈ రైలు ఏడు గంటలు తీసు కుంటుంది. అయినా ఎవరూ ఫిర్యాదు చెయ్యరు. ఎందుకంటే అందమైన అనుభూతులకి ఫిర్యాదులుండవు!

క్రమక్రమంగా రైల్వేలు విశ్వవ్యాప్తంగా అద్భుత ప్రగతిని సాధించాయి. ఎన్నో అవరోధాలను అధిగమించి రైల్వేలు విస్తరించాయి. వాటితోబాటు ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలూ విస్తరించాయి. కొండమార్గాల్లో సొరంగాలూ, నీటిలో వంతెనలూ వంటివి.

స్టీఫెన్‌సన్ 'రాకెట్'తో ప్రారంభమైన రైలింజను క్రమక్రమంగా కొత్త రూపాల్ని సంతరించుకుంది. అమెరికాలో 70 అడుగుల పొడవున్న రైలింజన్లు తయారయ్యేవి. ఒక శతాబ్దానికి ఆవిరి యంత్రాన్ని విద్యుత్ మోటారు అధిగమించింది. 1881లో బెర్లిన్ ప్రాంతంలో విద్యుత్ ట్రాం నడవడంతో ఎలక్ట్రిక్ శకం రైల్వేలో ఆరంభమైంది. అయితే ఐర్నర్ వాన్ సీమన్స్ రూపొందించిన ఈ విద్యుత్ ట్రాంకి పట్టాల ద్వారానే విద్యుత్ అందేది! అది అత్యంత ప్రమాదమని తెలిశాక నేలకు సమాంతరంగా, ఎత్తులో విద్యుత్ తీగెలను అమర్చడం ఆరంభించాడు.

1863లో మొదటి భూగర్భ ఆవిరి రైలు లండన్‌లో ప్రవేశపెట్టబడింది. 1870లో ట్యూబ్ రైలూ అక్కడే మొదలైంది. మొదటి ఎలక్ట్రిక్ భూగర్భమార్గం 1890లో ఆవిష్కరించబడింది. అమెరికాలో 1904 వరకూ భూగర్భ రైలు ప్రవేశించలేదు. అలా అనేక రకాలుగా ఆధునీకరణ చెందిన రైలింజను అసలు ఆవిరి ఇంజనుని మరుగున పడేసింది.

వాస్తవానికి ఆవిరి ఇంజనుతో కొన్ని కష్టాలున్నాయి. ఆవిరిని ఇంజను బాయిలర్‌లలో ఎక్కడికక్కడే తయారుచేసుకోవడం ఒకటి. ఆబాయిలర్లను మండించడానికి మేలు రకం బొగ్గు, నీరు అవసరం. పైగా తన ఇంధనాన్ని తనే మోసుకుపోవడం ఒక అదనపు పని. బొగ్గు మాడినప్పుడు వచ్చే పొగ, మసి ప్రయాణీకులకి చిరాకు. ఈ పరిస్థితుల నుంచి విద్యుత్ పద్ధతి విముక్తి ప్రసాదించింది. వేగం, సౌకర్యం, రక్షణ, కాలుష్య రాహిత్యం సాధ్యమయ్యాయి.

అయినా, ఈ నాటికీ ఆవిరి రైలింజనులో ఉండే ఒక దర్పం మరే ఇంజనులోనూ కనిపించదు. చిన్న పిల్లలకు పొగ గొట్టం, పొగతో ఉన్న ఆవిరి యంత్రం బొమ్మే రైలు. రైలు ఆగినా ఆగని ఆవిరి బుసల శబ్దాలే రైలు.

'కూ' అని కూసే కూతలో కూడా ఆవిరి పాత్రతో ఉన్న శబ్దమే మనకి పాత రోజుల్ని గుర్తుకు తెస్తుంది. 'ఛుక్ ఛుక్' అనే శబ్దం ఆవిరియంత్రాల సొంతం.

ఇంతటి 'రొమాన్స్'ని అందించిన ఆవిరి రైలింజను నిర్మాణాన్ని దాన్ని పుట్టిల్లు బ్రిటన్‌లో 1955 తరువాత ఆపివేశారు. ప్రపంచ వ్యాప్తంగా వేగానికీ, సామర్థ్యానికీ ప్రాముఖ్యం పెరిగి రైలింజన్ల రూపు రేఖలే మారిపోయాయి.

మోనో రైళ్లూ,- ఒకే పట్టాపై నడిచే రైలు- డ్రైవర్లు లేని రైళ్లు, బులెట్ ట్రైన్ లూ.... ఆవిరి ఇంజన్‌ని ఒక జ్ఞాపకంగా మార్చే ప్రయత్నంలో ఉన్నాయి.

మన దేశంలోనే ఇంకా ఆవిరిఇంజన్ల వాడకం కొనసాగుతోంది. దగ్గరి దూరాలకి వీటిని వాడుతున్నాం.

ఏదేమైనా, పొగలు చిమ్ముకుంటూ పొడవాటి, నల్ల ఇంజను అలా పొలాల పక్క నుండో, కొండ దారులపైనో, వాగు వంకల పైనో బోగీలను లాక్కువెళ్లడం చూస్తుంటే వచ్చే అనుభూతి విద్యుత్ తీగెల సాలెగూళ్ల గుండా వెళ్లే ఇంజన్లని చూస్తే కలగకపోవచ్చు. ఆ అందమైన అనుభూతి ఇచ్చిన జార్జిస్టీఫెన్‌సన్‌కి జోహారు, అది కలిగించిన ఆవిరి రైలింజన్‌కి జోహారు.

❋



కథ

సాయం

అఖిల

సువర్చల అడగ్గానే గౌరి మొహం సంతోషంతో వెలిగిపోతుండగా గబగబా తల ఊపేసి "మా అయ్య నేను చదువుకోడానికి ఒప్పుకున్నాడండి" అని సంతోషంగా చెప్పింది. మంగ గౌరిని ఆ రోజే సువర్చల ఇంట్లో వదిలి వెళ్ళిపోయింది. వెళ్తూ " అమ్మా నేను రేపటి నుండి రాను. ఎటూ గౌరి ఇంట్లోనే వుంటుంది కదమ్మా , అదే పనికూడా చేస్తుందిలేమ్మా" అని చెప్పి వెళ్ళింది.



"మంగా! ఏంటే నిన్న, మొన్న రాలేదు. నువ్వు రాకపోతే నీ కూతుర్నైనా పంపించొచ్చు కదా? పోనీ ఈ రోజు పనిలోకి రావట్లేదని చెప్పే పని కూడా లేదా? నీకెన్నిసార్లు చెప్పాలి ఇలా చీటికీ మాటికీ పని పనేస్తే నా దగ్గర కుదర్దని. ఇంకోసారి ఇలా చెప్పా పెట్టకుండా మానేస్తే మాత్రం బాగుండదు జాగ్రత్త! ఊ... సర్లే అంట్లు, బట్టలు చాలా ఉన్నయ్ త్వరగా కానీ" అప్పుడే వచ్చిన పనిమనిషి మంగమీద కేకలేయడం మొదలుపెట్టింది సువర్చల.

మంగ మాత్రం అలాగే నిల్చుని ఏదో చెప్పటానికి జంకుతోంది.

"ఏంటి అలాగే నిల్చున్నావ్ పని మొదలెట్టకుండా"

"అమ్మా...మరీ...మొన్నట్నుంచి మా సిన్నదానికి జొరమమ్మా ! మూసిన కన్ను తెరవట్లేదు. అందుకే రాలేదమ్మగోరు, ఇయ్యాలకూడా మీకు సెప్పి ఓ రెండొందలడిగి తీస్కపోదామని వచ్చానమ్మా, మీరాడబ్బులు ఇచ్చారంటే ఆస్పత్రిలో సూపించి మందులు తెత్తానమ్మా"

"సర్లే! ముందు పని పూర్తిచెయ్యి తర్వాత చూద్దాం"

మంగ మరేం మాట్లాడలేక మౌనంగా వెళ్ళి అంట్లు తోమి లోపలికెళ్ళి సువర్చలను పిల్చింది.

"ఏంటి మంగా పనైపోయిందా! వెళ్తున్నావా" అంది సువర్చల.

"అమ్మగారు... నేనడిగిన డబ్బులు...." అంటూ అడగలేక అడగలేక ఎలాగో చివరికి అడిగింది.

"మొన్న ఇచ్చానుకదా! మళ్ళీ వెంటనే అంటే నాదగ్గర డబ్బులు లేవు" అంది మొహం చిరాగ్గా పెట్టి.

"ఈ ఒక్కసారికి ఇయ్యండమ్మా, ఆ పసిదానికి అసలేం బాగుండలేదు" అని బతిమాలసాగింది.

"సరే ఓ వందిస్తాను. తీస్కెళ్ళు. నాదగ్గర అవే ఉన్నయ్" అంటూ లోపలికెళ్ళి వంద తీస్కొచ్చి మంగ చేతిలో పెట్టింది.

మంగ మరేం మాట్లాడలేక ఆ వందా తీస్కుని వెళ్ళింది తన కూతురికి ఎలా వుందో అనుకుంటూ. ఇంటికెళ్ళగానే కూతుర్ని తీసుకుని హాస్పటల్‌కెళ్ళి చూపించి మందులు తీస్కుంది. మరో రెండు రోజులకి కూతురి జ్వరం తగ్గింది. ఆదే రోజు సాయంత్రం సువర్చల ఇంటికి పనిలోనికి వెళ్ళింది.

మంగని చూడగానే సవర్చల ఇంతెత్తున ఎగిరిపడింది. "నువ్విలా చీటికీ మాటికీ మానేస్తే నేను నీతో పని చేయించుకోవడమెందుకు. నీకు జీతమివ్వడమెందుకు. మొన్ననగా డబ్బులు తీస్కుని వెళ్ళావు. ఇవ్వాళొచ్చావు. ఇక నువ్వు ఇక్కడ పని చేయనవసరంలేదు కానీ నేనిచ్చిన డబ్బులు ఇచ్చేసి నువ్వు వేరే ఇల్లు చూస్కో, రేపట్నుంచి రానక్కర్లేదు. నేను వేరే అమ్మాయిని మాట్లాడాను" అంది.

"లేదమ్మా! ఇంకెప్పుడూ ఇలా జరగదు, ఇంకనుంచీ రోజూ వస్తానమ్మా మీరట్టా అనొద్దు" అని చాలాసేపు బతిమాలింది.

చివరికి మంగ రావడానికి ఒప్పుకొని ఇంకోసారి ఇలా జరక్కూడదని హెచ్చరించింది.

కొన్ని రోజుల తర్వాత సువర్చల కూతురు ఐదేళ్ళ రాగిణి రోడ్డు మీద ఆడుకుంటే అటుగా వచ్చిన స్కూటర్ కిందపడింది. బాగా దెబ్బలు తగిలాయి. అదే టైంకి సువర్చల ఆమె భర్త బజారుకెళ్ళారు. బయటంతా గోలగా వుంటే మంగ బయటకు వచ్చి చూసేప్పటికి వళ్ళంతా రక్తంతో తడిసి ముద్దయిపోయింది రాగిణి. ఇంట్లో చూస్తే ఎవరూ లేరు. మంగకి కాలు చేయి ఆడట్లేదు. వెంటనే రాగిణిని ఎత్తుకొని హాస్పటల్‌కి తీస్కెళ్ళింది. హాస్పటల్లో డాక్టర్లు డబ్బు కడితేనే చేర్చుకుంటామన్నారు. మంగకు ఏం చెయ్యాలో తోచలేదు. వెంటనే తన చెవులకున్న కమ్మలు గుర్తొచ్చాయి. వెంటనే డబ్బులు తీసుకుని వస్తానని చెప్పి వెళ్ళి తన కమ్మలు మార్వాడీ కొట్టులో తాకట్టుపెట్టి డబ్బులు తీసుకొచ్చి హాస్పటల్‌లో కట్టింది.

ఇంటికి తిరిగొచ్చిన సువర్చల దంపతులు జరిగిందంతా ఇరుగుపొరుగు వారి ద్వారా విని వెంటనే హాస్పటల్‌కి వెళ్ళారు. అక్కడ డాక్టర్లు చెప్పింది విన్న తర్వాత సువర్చల తను అంతకు ముందు మంగ విషయంలో చేసిన తప్పు గుర్తొచ్చి సిగ్గుపడింది. ఇంక జీవితంలో మరోసారి ఇటువంటి పొరపాటు చేయకూడదనుకుంది. అంతే కాకుండా వాళ్ళ కుటుంబానికి ఏదైనా సాయం చేయాలనుకుంది.

మంగ చిన్నకూతురు గౌరికి పద్నాలుగు పదిహేనేళ్ళుంటాయి. ఆ అమ్మాయికి చదువు చెప్పిస్తే జీవితంలో ఉపయోగపడుతుందని ఆలోచించి తన నిర్ణయాన్ని భర్త విశ్వానికి చెప్పింది. అతనూ అంగీకరించాడు. ఐదో తరగతి

వరకు చదివిన గౌరిని సెవెన్త్ కామన్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ చేసి పరీక్షలు రాయించాలనుకున్నారు.

మరుసటి సంవత్సరం నుండి రెగ్యులర్‌గా స్కూల్‌కి వెళ్లొచ్చనుకున్నారు. మర్నాడు మంగ రాగానే ఈ విషయం చెప్పి గౌరిని తీసుకురమ్మంది. "అది రోజూ పనికి పోద్దమ్మా, చదువంటూ ఇంటిదగ్గర ఉంటే మాకు పూటెట్టా గడుసుద్దమ్మా?" అంది మంగ.

"ఐతే మీ గౌరిని మా ఇంట్లోనే వుంచుతావా? మా పిల్లల్ని చూసుకుంటూ మా ఇంట్లోనే వుండి చదువుకుంటుంది. నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తాను. నీకు ఇష్టమేనా?"

"నాదేముందమ్మా, మా ఇంటాయన్ని అడిగి రేపు చెప్తాను" అంది మంగ.

ఆ రోజు సాయంత్రం విశ్వం రాగానే జరిగింది చెప్పింది." నీ ఐడియా బాగానే ఉంది, మనమెటూ మన అబ్బాయిని క్రష్‌కి పంపిస్తున్నాం కదా, అక్కడ పెట్టే డబ్బులు ఇటు గౌరికే ఇవ్వొచ్చు-మంగకి బదులు గౌరినే ఇంట్లో పని చేస్తూ పిల్లల్ని చూసుకుంటుంది. నువ్వు స్కూల్‌నుండి రాగానే నీ చదువు కార్యక్రమం మొదలెట్టొచ్చు" అన్నాడు.

మర్నాడు మంగ తో గౌరి కూడా వచ్చింది. చదువుకుంటావా అని సువర్చల అడగ్గానే గౌరి మొహం సంతోషంతో వెలిగిపోతుండగా గబగబా తల ఊపేసి "మా అయ్య నేను చదువుకోడానికి ఒప్పుకున్నాడండి" అని సంతోషంగా చెప్పింది. మంగ గౌరిని ఆ రోజే సువర్చల ఇంట్లో వదిలి వెళ్ళిపోయింది. వెళ్తూ " అమ్మా నేను రేపటి నుండి రాను. ఎటూ గౌరి ఇంట్లోనే వుంటుంది కదమ్మా , అదే పనికూడా చేస్తుందిలేమ్మా" అని చెప్పి వెళ్ళింది.

సాయంత్రం సువర్చలా వాళ్ళు వచ్చింతర్వాత ఏమైనా పనులుంటే పూర్తి చేసి సువర్చల చెప్పే పాఠాలు చాలా శ్రద్ధగా వింటుంది. ఆ సంవత్సరం గౌరి సెవెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రాసి ఫస్టు క్లాస్‌లో పాసయింది. సువర్చల ముందు ముందు గౌరి చదువుకు ఉపయోగపడుతుందని గౌరికిచ్చే జీతంలో సగం తీసి గౌరి పేరుమీద బ్యాంక్‌లో వేస్తుంది. కొన్ని రోజులకి విశ్వంకి ట్రాన్స్‌ఫర్ అయి వాళ్ళు ఆ ఊరునుండి వెళ్ళారు. సంవత్సరాలు గడిచిపోయాయి... కొన్నాళ్ల తరువాత విశ్వం దంపతులు అలా రోడ్డు మీద వెళ్తుంటే గౌరి కనిపించింది.

"ఏంటమ్మా గౌరి,ఎలా వున్నావు..ఏం చేస్తున్నావు?"

"బావున్నానంకుల్..చిన్న కంపెనీలో జాబ్ చేస్తున్నాను'

"అమ్మ బావుందా... ఎక్కడుంది?'

'అమ్మ కూడా బావుంది. ఎక్కడా పని చేయడం లేదు. ఇంట్లోనే ఉంటుంది. నాకు 3000 వస్తున్నాయి. అన్నయ్య కూడా సైకిల్ షాపు పెట్టుకున్నాడు. మా ఇద్దరికి వచ్చేది ఇంటికి సరిపోతోంది.." అని ఆనందంతో చెప్పింది. విశ్వం దగ్గరికి వచ్చి చేతిలోకి అతని చేతిని తీసుకుని 'అంకుల్ ఆ రోజు మీరు నన్ను చదివించకపోతే మేం ఇలా ఉండేవాళ్లం కాదేమో...' అంటూ ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలుపుకుంది. తన భార్య ఆలోచన వల్ల ఒక పనిమనిషి కుటుంబం ఇప్పుడు స్వశక్తితో, ఆత్మగౌరవంతో ముందుకు నడుస్తున్నందుకు విశ్వం ఒకింత గర్వంగా ఫీలయ్యాడు. ఇలాగే ఇక ముందు కూడా ఎవరికైనా సాయం చేయాలి అనుకుంటూ ముందుకు సాగాడు.

✲

టోపి

రాము: అరే! పోలీసులు టోపీ ఎందుకు పెట్టుకుంటారు?

సోము: పోలీసులకు బుర్ర వుండదు. ఆ విషయం బయటకు కనపడకుండా టోపీ అడ్డం పెట్టుకుంటారు.

జాతీయగీతం

(ఆర్మీలో జవాన్‌గా చేస్తున్న అప్పారావు మిత్రునితో ఇలా అన్నాడు)

అప్పారావు: మా రాముకి పరీక్షల్లో అన్నీ సున్నాలే వచ్చినా కొట్టడానికి వీలు కావటం లేదురా.

సుబ్బారావు: ఏం ఎదురు తిరుగుతున్నాడా?

అప్పారావు: కొట్టడానికి చేయెత్తినప్పుడల్లా జాతీయగీతం పాడుతున్నాడు. నేనేమో సెల్యూట్ చేసి అటెన్షన్‌లో నిలబడాల్సి వస్తోంది.

సినిమా పాట

టీచర్: ఒరే! నిన్న చెప్పిన ఉప్పు కప్పురంబు పద్యం చెప్పారా!

బాషా: టీచర్! మీరు నిన్న సినిమాలు చూడటం, పాటలు పాడటం మానివేయమన్నారు కదా.

టీచర్: అవును

చెప్పాను. అయితే ఏమైంది?

బాషా: మీరు చెప్పమన్న పద్యం యమగోల సినిమాలో పాటగా మారిపోయింది.

పళ్ళసెట్

గీత: వాసు ఎప్పటిలా మనం పుల్లని మామిడి ముక్కలు తిందాం.

వాసు: ఇవాళ అసలు తినొద్దు

గీత: ఎందుకు రోజు తింటున్నాంగా

వాసు: రోజూ పళ్ళ సెట్ పెట్టుకొని వచ్చేవాడిని. ఇవాళ మరచిపోయాను.





మన 'ఏరువాక' పిల్లకు ఎన్టీఆర్ అవార్డ్

డా॥ జె.పి.వైద్య

వహీదా, గురుదత్‌ల జీవితాల గురించి తర్కించడానికి మన మెవరం? ఎంతటి రసికులమైనా, ప్రేక్షకులమైనా, దీవానా గాళ్ళమైనా - మనకు మన పరిధులు తెలియవా ఏమి?

మనం మౌనంగా చూశాం.... 'ఓహో' అనుకున్నాం!.... 'ఔరా'! అనుకున్నాం... 'ఆ!' అనుకున్నాం. ఆఖర్న 'అరెరె' అని బాధపడ్డాం.

వాళ్ళ జీవితాల్లో 'దరార్' వచ్చింది. బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'సాహెబ్ బీబీ ఔర్ గులాబ్'కు అంతాగా ప్రతిస్పందన లభించలేదు. అన్ని దిక్కుల నుంచి చితికిపోయిన గురుదత్ నిద్ర మాత్రల సాయంతో మృత్యువును కౌగిలించు కున్నాడు (1964).

"ఉదాత్తులైన వారు భావాల గురించీ, ఆలోచనల గురించీ చర్చించుకుంటారు. మామూలు మనుష్యులు సంఘటనల గురించి చర్చించుకుంటారు. తెలివి తక్కువ వారు మనుష్యుల గురించి మాట్లాడుకుంటారు" అని ఓ నానుడి.

ఇలాంటి వాటిని మనం పక్కా వ్యవహార వాదుల్లా అస్సలు పట్టించుకోవద్దు. ఏదేమైనా మనలాంటి 'సినిమా పిచ్చోళ్ళ' సంగతి తక్కువగా అంచనా వేయకూడదు కదా. అసలా రోజుల్లో 'సినిమాలు' అన్నవి ఉంటే కదా! అందుకు, మనలాంటి సినిమా దీవానా గాళ్ళు, ఏ మాత్రం ఫీలవ్వక సరి కొత్త నానుడులను సృష్టించుకుందాం. చదివి మురిసిపోదాం. చదివించి 'బోలెడు' ఆనందపడిపోతాం కూడా!

"అలనాటి అందమైన, మధురమైన పాత సినిమా, సంగీత, సాహిత్యం ముచ్చట్లను విని, చర్చించి, తలచుకొని, మురిసిపోని వారు నిజమైన వింత పశువులు. ఆ పాత మధుర రసాలూరు క్షణాల మహారాజ పోషకులైన 'మనం' నిక్కచ్చైన, అసలైన ఉదాత్త 'దీవానా గాళ్ళం'...

ఈ విషయం గురించి 'అతి'గా ఆలోచించీ, చించీ, బుర్ర బద్దలు కొట్టుకునే బదులు హాయిగా మన 'ఏరువాకా సాగారో రన్నో చిన్నన్నా' నాటి 'డిగ్నిఫైడ్ హీరోయిన్'-వహీదా రెహమాన్ గురించి ముచ్చటించుకుందాం రండి!

'బాలీవుడ్'ను తన ప్రతిభా పాటవాలతో జయించి, యావత్ భారతదేశ సినీ రసికులకు ఆత్మీయురాలైన వహీదా రెహమాన్ అక్షరాలా పదహారణాల తెలుగమ్మాయి.

సాంప్రదాయకమైన ముస్లిం కుటుంబం వాళ్లది. నాన్నగారు డి.ఎం. కావడం వల్ల ఉద్యోగ రీత్యా దక్షిణాదినంతా చుట్టు తిరిగి వచ్చిన వాళ్ళే! పుట్టింది 14 మే, 1936 నాడు మన రాష్ట్ర రాజధాని హైదరాబాదు నడి బొడ్డున.

పన్నెండేళ్ళ చిరువయస్సులోనే తండ్రిని పోగొట్టుకుంది వహీదా.

అందరు హీరోయిన్లు 'ఆ! ఏదో లెండి... నేనసలు డాక్టరు కావాలని చిన్నప్పటి నుంచి కలలు కన్నాను.. అనుకోకుండా వెండి తెరకు పరిచయమై ఇంత దాన్ని అయ్యాను' అని వయ్యారాలు పోతూ 'స్టేట్‌మెంట్స్' ఇచ్చి తరించి పోతుంటారు.

నిజంగా వాళ్ళందరూ డాక్టర్లే అయివుంటే?

-'ఏవిటో! ఒంట్లో నలతగా ఉందబ్బా పొద్దట్నించీ...' అనో-

-'ఏందిరా...? ఉన్నట్లుండి మనోడు 'ధన్' మని కూలవడ్డాడు! గా దవఖాన్ల కొత్త డాక్టరమ్మ వచ్చినప్పట్నించి చూస్తున్న.... మనోడి పడుదు ఎక్కువైందిలే....'

అన్న 'డైలాగులు' వింటూ మనం 'సినిమాహాళ్ళ'కు బదులు హాస్పిటల్స్ వార్డ్స్'లో అరమోడ్పు కళ్ళతో 'గ్లూకోజ్/సెలైన్ల'ను తాగుతూ ఉండేవాళ్ళం కావచ్చు.

చిన్నప్పుడు అనారోగ్యం వల్ల ఆవిడ చదువు అంతంత మాత్రంగానే సాగింది. ఆవిడ నిజంగానే 'డాక్టరమ్మ' అయివుంటే వైద్యశాల'కో అందమైన, హోదా, దర్పం ఉన్న 'అసలు సిసలు డాక్టర్' లభించి ఉండేదేమో!

'జీవితం ఒక క్లిష్టమైన లెక్కలాంటిది....

చేసిన స్టెప్ మళ్ళీ ఒకసారి పరిశీలించి చూసుకుంటే మొత్తం లెక్క తప్పడానికి వీలుండదేమో'...!

కాని, వహీదా జీవితంలో లెక్కలు 'డాక్టరు' మార్గంలో కాకుండా 'భరతనాట్యం' వైపు సాగాయి. భరతనాట్యంలోనూ డిగ్నిటీ వెన్నంటే ఉండిపోయింది. 1855లో తెలుగు చిత్రం 'జయసింహ'....1855లోనే మరో చిత్రం 'రోజులు మారాయి'తో నిజంగానే ఆవిడ రోజులు మారాయి.

'ఏరువాకా సాగారో రన్నా చిన్నన్నా
నీ కష్టమంతా తీరెనురో రన్నో
చిన్నన్నా....'

పాట, వహీదా నృత్య విన్యాసం, ఆ గీతం దప్పు దరువులు నేటికి 53 సంవత్సరాల నాటివైనా 'అందాలు, హంగులూ, రంగులూ, హొయలూ' ఇంకా 'తాజా'గా ఉన్నాయి.

'అందుగలదిందు లేదన్న సందేహం వలదు... అనుమానము మా బుర్రలో నిత్యమునుండును...' బాపతు మహానుభావులు లేచి 'రోజులు మారాయి' చూసి రండి.

'మీ నికృష్టపు అనుమానం బుర్ర మారుతుంది' అనే గ్యారంటీ మాది.

'రోజులు మారాయి' విజయ ఢంకా మోగించింది.

హైదరాబాద్ 'రిట్జ్' హోటల్లో ఆనందలహరుల్లో సాగిన 'ఉత్సవాలకు' ముఖ్య అతిథిగా వచ్చాడు బాలివుడ్ ప్రసిద్ధ దర్శక, నిర్మాత, నటుడు 'గురుదత్'.

ఆయన 'సి.ఐ.డి' నిర్మాణం గురించి తర్జన భర్జన పడుతున్న 1956వ సంవత్సరం అది. వహీదా కళ్లల్లోని వింత సోయగాలు చూసి ఆయన ఉలిక్కిపడ్డాడు. 'బంబయి ఆవోగే.... మేరే సినిమామే కామ్ కరోగే' అని అడిగాడు. వహీదా గోముగా కళ్ళు రెపరెపలాడించింది.

సిఐడిలో ఆవిడది వ్యాంప్ పాత్ర! దర్శకుడు రాజ్‌ఖోస్లా గారు! ఆ రోజుల్లో ఆయన ముట్టింది బంగారమయ్యేది.

సంగీతం ఓ.పి. నయ్యర్ గారిది. పంజాబీ రేకాతో ఆయన సంగీతం జబర్ దస్త్ 'హంగామా' చేస్తుందన్న విషయం, రసిక శిఖామణులైన మీకు ప్రత్యేకంగా చెప్పేదేముంది. 'హిజ్ మ్యూజిక్ సింప్లీ మేక్స్ యూ యంగ్... ఇఫ్ యూ ఆర్ ఆల్ రెడీ యంగ్ దెన్ ఇట్ విల్ మేక్ యూ మ్యాడ్'... ఈ ముచ్చట ఎవరో సినీ పండితుల వారి కొటేషన్ కాదు. మేమంతా ఆ సంగీతం విని పిచ్చోళ్ళమైన వాళ్ళమే!

మజరూహ్ జానీ సార్ అఖ్తర్ గీతాలూ, సిఐడి పాటల గురించి తీరిగ్గా ముచ్చటించుకుందాం కానీ, 'ఏ హై బంబయి మెరి 'జాన్'-'లేకే పహలా పహలా ప్యార్'-'ఆంఖో హి ఆంఖోమే ఇషారా హోగయా' లాంటి పాటలు ఎవరు మరచిపోయారనీ?

'జాతా కహాఁ హై దివానే' తో గీతా ఉడికెత్తిస్తే, 'కహిఁ పే నిగాహేఁ కహీఁపే నిషానా'తో షమ్‌షాద్ బేగమ్ పిచ్చెక్కించింది.

హాల్ మొత్తం మీద 'సిఐడి' సూపర్ హిట్ అయ్యింది.

వెనువెంట 1957లో వచ్చింది 'ప్యాసా'. ఆ తర్వాత 1959లో వచ్చింది 'కాగజ్ కే ఫూల్'.

హిందీ సినీ చరిత్రలో అవి మైలురాళ్ళు! గురుదత్ వాటిని చెక్కిన అతిసంవేదన శీలి అయిన శిల్పి....!

వాటి గురించి పుంఖాను పుంఖానుగా రాయవచ్చు. ఎంత రాసినా పేజీ పేజీలో, ప్రతి పంక్తిలోనూ 'వహీదా'-'గురుదత్'లే కన్పిస్తారు.

అప్పటికి వారి ఆత్మీయత, అన్యోన్యత తెర దాటి వచ్చేసింది. గీతాదత్ కూడా అతి సంవేదన శీలి. గురుదత్ ఇంటి వాతావరణం వేడెక్కసాగింది.

1960లో చౌదవీఁ కా చాంద్ (టైటిల్ సాంగ్ మీదే ఎంతో రాయొచ్చు).

1962లో సాహెబ్ బీబీ ఔర్ గులాబ్ (మీనా కుమారి ఛోటీ బహు పాత్రలో జీవించి, అజరామరమైంది. ఆమె నిజ జీవింలో పతనం ప్రారంభమైంది. ఆ కాలంలోనే... అది మన లాంటి సినిమా రసికుల దురదృష్టం...)

వహీదా, గురుదత్‌ల జీవితాల గురించి తర్కించడానికి మనమెవరం? ఎంతటి రసికులమైనా, ప్రేక్షకులమైనా, దీవానా గాళ్ళమైనా-మనకు మన పరిధులు తెలియవా ఏమి?

మనం మౌనంగా చూశాం.... 'ఓహో' అనుకున్నాం!.... 'ఔరా'! అనుకున్నాం... 'అఁ!' అనుకున్నాం. ఆఖర్న 'అరెరె' అని బాధపడ్డాం.

వాళ్ళ జీవితాల్లో 'దరార్' వచ్చింది. బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'సాహెబ్ బీబీ ఔర్ గులాబ్'కు అంతాగా ప్రతిస్పందన లభించలేదు.

అన్ని దిక్కుల నుంచి చితికిపోయిన గురుదత్ నిద్ర మాత్రల సాయంతో మృత్యువును కౌగిలించుకున్నాడు (1964).

ఆ తర్వాత గీతాదత్ కూడా అదే మార్గంలో వెళ్ళిపోయింది. ఇవి అవునన్నా కాదన్నా అంటుకున్న అపశృతులు.

1964లో 'షగున్'లో తోటి కళాకారుడిగా నటించిన కమల్‌జీత్‌సింగ్‌ను వహీదా వివాహం చేసుకుంది. అంటే ఆయన ప్రపోజ్ చేశారు. పెళ్ళి జరిగింది మటుకు ఏప్రిల్ 24-1974 నాడు.

అప్పటికే గైడ్(65)లోని మిస్ నళినీ పాత్ర-'బీస్ సాల్ బాద్'లోని 'రాధా'(62) తీస్రీ కసమ్ (66)లోని 'హీరాబాయి' -'రామ్ ఔర్ శ్యామ్' (67)లో 'అంజనా' - నీల్ కమల్(68)లోని 'సీతా'-ఖామోషీ(69)లోని 'నర్స్ రాధా', రేష్మా ఔర్ షేరా (71)లోని రేష్మా- 'కభీ కభీ'(76)లోని అంజలి మల్హోత్రా', త్రిషూల్ (78)లోని 'శాంతి'-'మషాల్ (84)లోని 'సుధా'-'లమ్హే'(91)లోని 'దాయిజా'-వాటర్ (2005)లోని 'భగవతీ'-తో ఆవిడ ఖ్యాతి దిగంతాల కావల పాకిపోయింది.

'రంగ్ దే బసంతి'(2006)లో ఆవిడ అజయ్ తల్లిగా వేసింది.

పెళ్ళి చేసుకున్నాక వహీదా రెహ్మాన్ 'ఉద్యానవనాల నగరి' బెంగళూరుకు వెళ్ళిపోయింది.

సోహైల్, కష్వీ... ఆవిడ పిల్లలు. భర్త 21, నవంబర్ 2000 నాడు ఆవిడను ఏకాకి చేసి వెళ్ళిపోయాడు. అన్నేళ్లపాటు తను శాసించిన హిందీ సినీ మాయనగరి ముంబాయికి 'వహీదా' తిరిగి వచ్చింది.

సముద్రం అలలు ప్రతి నిత్యం పలకరించే 'బంద్రా' సముద్రం ఒడ్డున ఆవిడ నివాసం.. అడపా దడపా సినీ వ్యాపకం! అంతే!

'కాంటోసే ఖీంచకే ఏ ఆంచల్' అంటూ ట్రక్‌లోంచి కుండలను బద్దలు కొట్టింది....' పియా తో సే నైనా లాగేరే' అని నాట్య పద విన్యాసం చేసిన 'వహీదా' కొందరి గుండెల్లో నిలిచి ఉండవచ్చు.

'చౌదవీఁ కా చంద్' అందాలతో ఇంకా కొందరిని కితకితలాడించొచ్చు....

'పాన్ ఖాయేఁ సైంయా హమారో' అని తీస్రీ కసమ్ గీతంలో ఇంకా ఎందరినో 'బేహోష్' చేసి ఉండొచ్చు.

ఏది ఏమైనా

మన కోసం వహీదా రెహమాన్

'ఏరువాక సాగారో' నాటి తెలుగమ్మాయి!

ఎంతైనా మనం పాత దోస్తులం కదా!!

(వహీదా రెహ్మాన్‌కు ఎన్టీఆర్ అవార్డ్ వచ్చిన సందర్భంగా.....

✻

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622





విజ్ఞాన వీచిక

ఇది కప్పల సంవత్సరం

కాకర్లమూడి

కప్పలు అచ్చంగా మాంసాహారులు. అవి ఎక్కువగా తినేవి పంటపొలాలపై ఆశించే కీటకాలని. అంటే కప్పలు వ్యవసాయదారులకు మేలే చేస్తున్నాయి. కానీ, విచక్షణారహితంగా వాడే క్రిమినాశక రసాయనాలు కీటకాలను తగ్గించడమే కాకుండా, కప్పల సహజ ఆవాసాలని కలుషితం చేస్తున్నాయి. కప్పలు విరివిగా ఉంటే అసలు కీటకనాశకాల అవసరమే ఉండదు కదా! ఆహార గొలుసులో కప్పలు సమతుల్యతను కాపాడుతూ వస్తున్నాయి.



మన నగర జీవితాల్లో ప్రకృతి వైవిధ్యం- వైభవం అంతగా అనుభవంలోకి రాదు. పల్లెల్లో ఇంకా ఆ అంశాలు సజీవంగానే వున్నాయి. అది మన అదృష్టం. తెప్పలుగ చెరువు నిండిన కప్పలు చేరుగదా అన్నాడు సుమతీ శతకకారుడు. చెరువు నిండటం మాట అటుంచి (చాలా చోట్ల చెరువులే మరుగవుతున్నాయి) కప్పల ప్రాణాలు పోతున్నాయన్నది ప్రస్తుత వాస్తవం. ప్రకృతిలో, దాని సమతుల్యతలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తున్న కప్పలు ఇక కొంత కాలానికి కనుమరుగైపోతాయని శాస్త్రీయ పరిశోధకులు, ప్రకృతి ప్రేమికులు, సాధారణ శాస్త్రీయ అవగాహన గల వాళ్లందరూ హెచ్చరిస్తూనే ఉన్నారు. కాకపోతే పట్టించుకున్న వాళ్లే లేరు!

కప్పల సంవత్సరం

'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ జూస్ అండ్ ఎక్వేరియమ్స్' ఏర్పాటు చేసిన సదస్సులో రానున్న కొద్ది సంవత్సరాలలో ప్రపంచంలోని ఉభయచరాల జనాభాలో సగం సంపూర్ణంగా అంతరించిపోనున్నదని వివరించారు. ఆంఫీబియన్ ఆర్క్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఉభయచరాలను సంరక్షించే దిశలో చర్యలు ముమ్మరం చేయాలని నిర్ణయించారు. ఆ నిర్ణయం మేరకు 2008వ సంవత్సరాన్ని ఫ్రాగ్ ఇయర్‌గా ప్రకటించారు.

కప్పల్ని ఎందుకు కాపాడాలి?

'జీవ పరిణామ క్రమంలో కప్పలు చాలా కీలకమైనవి. జీవం తొలిగా నీటిలోనే ఆవిర్భవించింది. నీటి నుండి భూమిపైకి జీవులు వచ్చాయి' అని చెప్పడానికి పటిష్టమైన ఆధారం ఉభయచరాలు. నీటి నుండి బయటకు వచ్చే దిశలో ఎన్నో తీవ్ర ప్రయత్నాలు చేసిన జలచరాలు కొద్ది మార్పులతో భూమిపై 'కూడా' నివసించేందుకు అనువుగా తయారయ్యాయి. ఆ కొత్త జీవాలే ఉభయచరాలయ్యాయి. వాస్తవానికి ఇవి తమ ప్రయత్నాలలో అంతగా విజయవంతం కాలేదనే చెప్పవచ్చు. అందుకే ఇది భూమి మీద కంటే నీటిలోనే ఎక్కువగా గడపవలసి వస్తోంది.

ఉభయచరాలకు (కప్పలు, బోదురు కప్పలు(టోడ్లు), సాలమాండర్లు, న్యూట్‌లు) ఊపిరి తిత్తులూ, కాళ్లూ, వినికిడి కోసం చెవులూ, శ్వాసకు సహాయపడే చర్మమూ, జంతు ప్రపంచంలో మొట్టమొదటి స్వరమూ ఇలా ఎన్నో ప్రత్యేకతలున్నాయి. వీటి నుండే పరిణామాంలోని తదుపరి మెట్టు జీవులైన సరీసృపాలు వచ్చాయనడానికి శాస్త్రీయ ఆధారాలున్నాయి. ఉభయచరాలలో పైన చెప్పుకున్న నాలుగైదు రకాల జీవులే ఉన్నాయి. అందులోనూ కప్పలు, టోడ్లు తప్ప మిగిలినవి మరీ తక్కువ సంఖ్యలో ఉన్నాయి. వీటి వ్యాప్తి కూడా తక్కువే.

మనకి కప్పలు ఎదురుపడే సందర్భాలు చాలా పరిమితమే అయినా వాటి ఉనికి, ప్రాముఖ్యత అనేక విషయాల్లో ఉంది. సైన్సు చదివే పిల్లలందరూ- ప్రత్యేకించి మన దగ్గర జీవశాస్త్రం చదివేవాళ్లు శరీర అంతర్భాగాలు తెలుసుకోవడానికి కప్పని 'డిసెక్ట్' చేయడం పరిపాటి. ఇటీవలే కప్పల్ని ఆ బాధ్యత నుండి తప్పించారు! కాబోయే డాక్టర్లు తొలి 'సర్జరీలు' చేయడానికి కప్పలే తోడ్పడుతున్నాయి! కప్పలు లేకపోతే? కంప్యూటర్లపై వర్చువల్ డిసెక్షన్లు చేయవలసిందే.

కప్పలు అచ్చంగా మాంసాహారులు. అవి ఎక్కువగా తినేవి పంటపొలాలపై ఆశించే కీటకాలని. అంటే కప్పలు వ్యవసాయదారులకు మేలే చేస్తున్నాయి. కానీ, విచక్షణారహితంగా వాడే క్రిమినాశక రసాయనాలు కీటకాలను తగ్గించడమే కాకుండా, కప్పల సహజ ఆవాసాలని కలుషితం చేస్తున్నాయి. కప్పలు విరివిగా ఉంటే అసలు కీటకనాశకాల అవసరమే ఉండదు కదా! ఆహార గొలుసులో కప్పలు సమతుల్యతను కాపాడుతూ వస్తున్నాయి.

ఇక కప్పలు ఇంకొకరకంగా కూడా మానవులకు ఉపయోగపడుతున్నాయి. చాలా దేశాలలో కప్పల్ని ఆహారంగా తీసుకుంటారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ మన దేశం నుండి కూడా కప్ప కాళ్లను ఎగుమతి చేసే వాళ్లు. ఇప్పుడు వన్యప్రాణి చట్టం కింద అలా చేయడం నేరం. రానా టైగ్రీనా అనే కప్ప కాళ్లు విదేశాలకు విరివిగా ఎగుమతి అవుతుండేవి. కండ బాగా ఉండే రెండు వెనుక కాళ్ల కోసం కప్పని చంపి, ఇంకా ప్రాణం ఉన్న కప్పని అక్కడే పడేసి, కాళ్లు తీసుకుపోవడం అమానుషం. ఇప్పుడు మన దేశంలో ఈ కిరాతక చర్య తగ్గినా 'వేరే దేశాల్లో జరుగుతున్నట్టు వార్తలున్నాయి.

ఇన్ని రకాలుగా ఉపయోగపడుతున్న కప్ప జాతి ఇప్పటికే 1/3 వంతులు లుప్తమైపోయింది. ఈ విషయం పెద్దగా మనలో కదలిక తేలేకపోయింది. కానీ మానవజాతి 1/3 వంతులు అంతరించిపోయి ఉంటే ఎలా ఉంటుందో ఊహించుకోండి.

మనకి హాని కలిగించకపోగా ఎన్నో విధాలుగా మేలు చేసే జీవులు, జీవుల పరిణామ చరిత్రలో సజీవ వారధులైన జీవులు కేవలం మన విచక్షణ, అవగాహనా రాహిత్యం వల్ల అంతరించిపోతుంటే మనబోటి వాళ్లకేమీ అనిపించకపోయినా, అరుదుగా ఉన్నా, ప్రకృతి సంరక్షణ బాధ్యతను ఎత్తుకున్న పెద్ద మనసున్న వాళ్లు ప్రజల్లో అవగాహన కలిగించడానికి పూనుకున్నారు, కప్పలకంటూ ఒక ప్రత్యేక సంవత్సరాన్ని ప్రకటించారు.

నిస్సహాయులైన కప్పల్నే కాపాడుకోలేని మనం మన భవిష్యత్తుని బంగారంలా ఎలా తీర్చిదిద్దుకోగలం? మన వంతు సాయం చేద్దాం. అది కప్పైనా, మొక్కైనా, మరేదైనా... ప్రకృతి సంపదను సంరక్షించుకుందాం.

❄

వేరు శనగ పాయసం

కావలసిన పదార్థాలు

వేరుశనగ పప్పు-100 గ్రా॥, పెసలు- 50 గ్రా॥, పాలు- 1/2 లీటరు, కేసరి రంగు- చిటికెడు, కిస్ మిస్ - 25 గ్రాములు, పంచదార- 200 గ్రా॥ తెల్ల గోధుమలు- 100 గ్రా॥, జీడిపప్పు- 50 గ్రా॥, నెయ్యి లేక డాల్డా- 1 గరిటెడు, ఏలకులు-6

తయారు చేసే విధానం

వేరుశనగ పప్పును శుభ్రంగా కడగాలి. తగినంత నీరు పోసుకుంటూ రోటిలో కొంచెం పల్చగా మెత్తగా రుబ్బుకోవాలి. దానిని ఒక పల్చని బట్టలో వేసి పిండితే పాలు వస్తాయి. అలా రెండు కప్పుల పాలు వచ్చే వరకు తీసి పెట్టుకోవాలి. గోధుమలను శుభ్రం చేసుకొని తగినంత నీళ్లు పోసి ప్రెషర్ కుక్కర్‌లో ఉడక పెట్టి దించుకోవాలి. స్టౌ మీద బాండీ పెట్టి దానిలో నెయ్యి వేసి జీడిపప్పు వేయించి తీసివేయాలి. మిగిలిన నేతిలో ఉడక పెట్టిన గోధుమలు, పెసలు వేసి కొద్దిగా వేయించాలి. వాటిలో వేరుశనగ పాలు, మామూలు పాలు పోసి చక్కెర వేసి బాగా మరిగించాలి. ఆనక దీనిలో జీడిపప్పు, కిస్‌మిస్, ఏలకుల పొడి వేసి ...కొద్దిగా కేసరి రంగును, ఒక చెంచాడు పాలలో కలిపి దానిని ఈ పాయసంలో పోసి దించుకోవాలి.

ఆవకాయ

కావలసిన పదార్థాలు

పుల్లటి మామిడి ముక్కలు- 4 సేర్లు, మెత్తని ఉప్పు - 1 సేరు, సన్నావాలపిండి- 1 సేరు, వెల్లుల్లి (ఇష్టమైతే)- 100 గ్రా॥, పసుపు- టీ స్పూను, కారం (వెదల్పు కాయది)- 1 సేరు, మెంతులు- చిన్న కప్పు, నూనె- 1 కిలో

తయారు చేసే విధానం

మామిడి ముక్కలు శుభ్రంగా తుడిచి కావలసిన సైజు ముక్కలుగా కోసుకోవాలి. టెంక మీద పల్చటి తెల్లటి పొర ఉంటుంది. దానిని తీసి వేయాలి. టెంక లేని ముక్కలు కూడా యేరి పక్కన పెట్టాలి. వెల్లుల్లిపాయలు ఊడదీసి పెద్ద గర్భాలు తీసుకొని వాటికి కొంచెం నూనె పసుపు రాసి కొంచెం సేపు ఎండలో పెట్టే పొట్టు తేలికగా తీసుకోవచ్చు. తరువాత పిండి, ఉప్పు, కారం, మిశ్రమం చేసుకోవాలి. ప్లాస్టిక్ బకెట్‌లో ఈ మిశ్రమాన్ని అడుగున కొంచెం వేసి కాసిన్ని ముక్కలు, కాస్త నూనె పోసి, మరలా కారం మిశ్రమం... ముక్కలు పోయాలి. అలా మిశ్రమం, ముక్కలు మొత్తం అయ్యే వరకూ పోయాలి. వాటిపైన వెల్లుల్లి పప్పులు, మెంతులు, కూడా పోసి ఆపైన మిగిలిన కారమూ, నూనె కూడా పోసెయ్యండి. మూడవ రోజున కలియ దిప్పండి. నూనె తగ్గితే కొంచెం పోయండి.

మొత్తం పచ్చడి జాడీలో పెట్టే దానిమీద నూనె ఒక అంగుళం పైన ఉండాలి.

క్యారట్ హల్వా

కావలసిన పదార్థాలు

క్యారెట్లు - 400 గ్రా॥, పంచదార- 5 కప్పులు, వెనిల్లా యెసెన్సు- కొన్ని చుక్కలు, పాలు- 3 కప్పులు మైదా పిండి- 2 కప్పులు, నెయ్యి - 4 కప్పులు, వెనిల్లా యెసెన్సు- కొన్ని చుక్కలు, జీడిపప్పు- 100 గ్రా॥, పాలు- 3 కప్పులు

తయారు చేసే విధానం

క్యారెట్లు పైపొట్టు తీసి సన్నగా తురమాలి. ఈ తురుము, పాలు ఒక గిన్నెలో పోసి స్టౌ మీద పెట్టి ఉడికించాలి. బాగా ఉడికిన తరువాత దింపి గరిటతో బాగా నలిగేటట్లు తిప్పుతూ మెత్తగా చేయాలి. మైదా పిండిని కూడా వేసి బాగా కలియబెట్టాలి. తరువాత చక్కెరను ఒ గిన్నెలో పోసి కొంచెం నీరు చల్లి లేతపాకం వచ్చిన తరువాత పై మిశ్రమాన్ని దానిలో పోసి బాగా కలియ బెట్టాలి. గట్టి పడేటప్పుడు నెయ్యి పోసి కలయబెట్టు ఉండాలి. హల్వాలాగా అయిన తరువాత జీడిపప్పు ముక్కలు, యెసెన్సు వేసి కలిపి దింపి నెయ్యి రాసిన పళ్లెంలో పోసి పల్చగా తట్టాలి. చల్లారిన తరువాత ఉండలుగా కాని బిళ్లలుగా కాని తయారు చేసుకోవచ్చు.





బంగాళ దుంపల బజ్జీ

కావలసిన పదార్థాలు

బంగాళ దుంపలు- 1/4 కిలో, శనగపిండి - కొంచెం బంగాళ దుంప ముక్కలకు సరిపడా, తినే షోడా- చిటికెడు, నూనె- 1/4 కిలో, బియ్యం పిండి-కొద్దిగా ఉప్పు - తగినంత, కారం - టీ స్పూను

తయారు చేసే విధానం

శనగ పిండి, బియ్యం పిండి శుభ్రం చేసుకోవాలి. ఇందులో కారం, ఉప్పు, తినే షోడా వేసి బజ్జీల పిండి మాదిరిగానే కలుపుకోవాలి. బంగాళ దుంపలు పొట్టు తీసి పల్చగా చక్రాల్లాగా తరిగి నీళ్లలో వేసి కడిగి చిల్లు బుట్టలో వేయాలి. స్టౌ మీద బాండీ పెట్టి నూనె పోసి కాగనివ్వాలి. ఈ బంగాళదుంప ముక్కలు పిండిలో ముంచి నూనెలో వేసి దోరగా ఒక్కొక్కటి వేయించుకోవాలి. ఇలాగే అరటికాయ, పెండలం, తమలపాకు, అప్పడం కూడ వేసుకోవచ్చు.

కథా నిలయం

కొత్త పుస్తకాలు

ఖరీదైన కవితలు



127 పేజీల్లో అనుభూతుల విభూతులు, ఆగంతుక సౌందర్యాలు, వలసరేఖ, అద్వైత సంధ్య... ఆఖర్న మరో ఏడు పేజీల అనుబంధంలో 'అన్ని కవితల' పుట్టు పూర్వోత్తరాలు.. దళసరి బౌండ్‌లో ఖరీదైన కవితలు. కొన్ని ఖరీదైన పంక్తులు తల్చుకుందాం. ఇష్టపడేవాళ్ళు కొనుక్కొని పూర్తిగా చదివి, ఆస్వాదించవచ్చు.

"ఈ ఒంటరి తనమెలా!
ఆహా! అద్దముంది గదిలో
ఇప్పుడు ఇద్దరివి!"

'కన్నీటి కెరటాలపై
వెన్నెల!

పగలంతా
పగ పట్టినట్లు వర్షం
ఆకాశపు కన్ను
అసలు కనపడే లేదు...

పాలకడవలు వలసరేఖ - నిదుర అగాధాల మీద నిశ్శబ్ద స్వప్నాలు ఎగిరే రేయి కూడా ఇక కవిత్వమై అగణిత కాలంలో, అగణిత సౌందర్యమై పోయింది. అని గణితం చెప్పారు కవిగారు. సౌందర్యాన్ని ఓపిగ్గా వెతుక్కోవాలి రసిక పాఠకులు!

స్వస్థాన మిత్రుడు (కవితలు)
కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ
పేజీలు: 127,
వెల: 150/-
ప్రతులకు రచయిత పేర్న, ఇంటి నెం. 74-7-8, ప్రకాశంనగర్, రాజమండ్రి. ఇంకా విశాలాంధ్ర, నవోదయ, దిశ పుస్తక కేంద్రాలు.

డా॥జె.పి. వైద్య

కడప జిల్లా విశేషాల సమాహారం

ప్రస్తుతం మన రాష్ట్రంలో కడప జిల్లా అనేక విధాలుగా ప్రచారానికి నోచుకుంటోంది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లాకు చెందడం వల్ల సహజంగానే ఆ జిల్లాకు సంబంధించిన సమాచారం పట్ల ఆసక్తి ఉంటుంది. ఆ ఆసక్తిని తీర్చగల పుస్తకం 'మన కడప'. సీనియర్ జర్నలిస్టు ఎస్.మస్తాన్‌వలి తీర్చిదిద్దిన ఈ పుస్తకం కడప జిల్లాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ముఖ్య ఘటనల రూపంలో మనముందుంచుతుంది. 1800 సంవత్సరం నాటి కలెక్టర్ సర్ థామస్ మన్రో నుండి నేటి కలెక్టర్ వరకు పేర్ల జాబితాతో పాటు వారి పదవీ కాలం కూడా పేర్కొన్నారు. ఇలానే బ్రిటీష్ పరిపాలనా కాలానికి ముందు రాజుల చరిత్రను కూడా క్లుప్తంగా ఈ పుస్తకంలో మనం తెలుసుకోవచ్చు. ఇక ఆనాటి రాజకీయాల నుండి నేటి వర్తమాన కాలపు రాజకీయాల గురించి తెలియజేయడమే కాకుండా ఆయా కాలాల్లో ప్రముఖంగా రాణించిన వారి గురించి ఫొటోలతో సహా ఇవ్వడం ఆకట్టుకుంటుంది. జిల్లాలో వ్యవసాయరంగం, ఖనిజాలు, విద్య, అటవీ సంపద, వైద్యం, ఆరోగ్యం, వృత్తులు, వర్తక వ్యాపారాలు, తంతి తపాలా, రవాణా సౌకర్యాలు వంటి శీర్షికల క్రింద ఇచ్చిన సమాచారం ఆ జిల్లా గురించి ఒక చిత్రాన్ని పాఠకులకు అందిస్తుంది. ఆ జిల్లాలో ఇప్పటి వరకు గెలిచిన జిల్లా పరిషత్ ఛైర్మన్లు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ, శాసన మండలికి ఎన్నికయిన వారి సమాచారం ఆయా నాయకుల ఫోటోలతో సహా ఇవ్వడం ప్రయోజనకరంగా ఉంది. కడప జిల్లా గురించి ఏ చిన్న సందేహం వచ్చినా ఈ పుస్తకం దగ్గర ఉంచుకుంటే రిఫరెన్స్‌గా ఉపయోగపడుతుంది. కడప జిల్లా వాసులే గాక రాయలసీమ జిల్లాల వారితో పాటు అన్ని జిల్లాల వారికీ ముఖ్యంగా రాజకీయాల్లో ఉన్న వారికి ఉపయోగపడే పుస్తకం 'మన కడప'.



మన కడప
రచయిత: ఎస్. మస్తాన్‌వలి,
పేజీలు: 96, వెల: రూ.. 50,
ప్రతులకు: కన్వీనర్, కడప ఇంటాక్ చాప్టర్ కార్యాలయం, కళాక్షేత్రం, కడప.

వీరప్రసాద్



స్టడీ ఆఫ్ నాలెడ్జ్

ఆబ్జెక్టివ్ టైప్ ఆఫ్ జనరల్ నాలెడ్జి
సైన్స్ గ్రూపు విద్యార్థులకు
కూర్పు: శ్రీ వాసవ్య
వెల:45/-, పేజీలు:160
ప్రతులకు:
శ్రీ బాలాజీ పబ్లికేషన్స్, 33-3-31,
సీతారామపురం, విజయవాడ.



Internet explorer

Outlook express
G.Ramu
A. Ravikiran
Rs: 50/-, Pages:160
For copies: Sri Balaji Publications,33-3-31, Ramanayudu Street, Seetarampuram, Vijayawada.

పద్నాలుగేళ్ల పాప!

'కళ్లతో చూసేదంతా నిజం కాదని పెద్దలు చెప్తుంటే ఏంటో అనుకుంటుంటాం. కానీ ఈ ఫొటోల్లోని అమ్మాయిని చూస్తుంటే 'నిజమే సుమా' అని అనుకోవాల్సిందే. ఇంతకీ ఆ బుల్లి పాపకు ఎంత వయసు వుంటుందో చెప్పండి'.

'ఆ...మహా వుంటే రెండేళ్లు...'

'అయితే తప్పులో పీకలదాకా కూరుకుపోయినట్టే'

'మాకు మరీ చెవులో క్యాబేజీలు, క్యాలిఫ్లవర్లు పెట్టకండీ. పాప సరిగ్గా మూర లేదు. రెండు సంవత్సరాలు గాక మరెంత వయసుంటుందేంటి?'

'ఎంతంటే...ఎంతంటే....అక్షరాలా పద్నాలుగేళ్లు'

'ఆ...నిజంగానా! ఓసారి పరిశీలనగా చూసి చెప్పండి. మీరు చెప్పేది ఈ ఫొటోలో కనిపించే పాప గురించేనా లేక...ఫొటో మారిందా?'

'అంత అనుమానమేం అక్కర్లేదు. మేం చెప్పేది మీరు చూస్తున్న పాప గురించే. ప్రపంచంలోకెల్లా బుల్లి టీనేజర్'

'చూడ్డానికి భారతీయురాలి లాగానే వుంది.... ఎక్కడి పాపేంటి?"

'పేరు జ్యోతి ఆమ్గే. ఊరు నాగపూర్. బరువు ఐదు కేజీలు. పొడవు 58 సెంమీ. స్కూల్‌కి కూడా వెళ్తుంది. కాకపోతే ఆమెకు స్పెషల్ కుర్చీ, బల్ల వేస్తారు. ఆమె తినే ప్లేటు, వాడే వస్తువులు అన్నీ చిన్నగానే వుంటాయి...."

"మరీ...పిల్ల చూడ్డానికి చిన్నగా వున్నా...టీనేజ్ కదా. మరి ఆమె ఎలా ఆలోచిస్తుంది?"

"ఎలాగేముంది? టీనేజర్‌లాగే. తన ఫ్రెండ్స్‌తో ఫోన్‌లో మాట్లాడుతుంది. డీవీడీలు షేర్ చేసుకుంటుంది. అంతా మామూలుగానే వుంటుంది"

"సరేగాని ఆమెకు అంత చిన్నగా వున్నా కూడా ఇదిగో ఇలా చేస్తే బాగుంటుంది అని ఏమైనా అనిపిస్తుంటుందా'

"ఆహా! హిందీ సినిమాల్లో నటించాలని...ముంబైలో నివసించాలని... అమెరికా...లండన్ వెళ్లాలని కోరిక"

"నిజంగా తమాషా కోరికే. అది సరేగాని...చిన్నప్పుడు ఎలా వుండేది?"

"చాలా చాలా నార్మల్‌గా వుండేది. అయితే తనకు ఐదవ సంవత్సరంలో ఏదో సమస్య వచ్చింది. అప్పటి నుంచి ఇలాగే వుండిపోయింది. తల్లిదండ్రులు ఆమెను చాలామంది డాక్టర్లకు చూపించారు. కానీ ఈమె జీవితాంతం ఇంతే వుంటుందని చెప్పేశారు"

"మరి జ్యోతి వాళ్ల అమ్మానాన్నలకు తనంటే ఇష్టమేనా!'

"చాలా చాలా ఇష్టం. తను లేకుండా ఒక్కరోజు కూడా ఊహించుకోలేం అంటారు వారు"

"అది సరే మరి జ్యోతి ఏమంటుంది?!"

"నేనూ మీలానే ఆలోచిస్తాను. మీలానే తింటాను. తాగుతాను..అంతా మీలాగే" అంటుంది.

"అది సరే...మరి చుట్టూ వుండే జనాలు జ్యోతిని ఎలా చూస్తారు?"

"ఆ విషయం చెప్పేదేముంది? ఆమెను కొందరైతే దేవతలా చూస్తారు. అందాకా ఎందుకు ఈ మధ్యే పాప్ స్టార్ మైకాసింగ్ రూపొందించిన క్యాసెట్‌ను జ్యోతే విడుదల చేసింది. మొత్తానికి ఈ పద్నాలుగేళ్ల పాప అక్కడో బుల్లి సెలబ్రిటీగా వెలిగిపోతోందిలే.

OK

కలం స్నేహం

కథా నిలయం
శ్రీకాకుళం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : కమ్మగాని సతీష్ గౌడ్
చదువు: 8వ తరగతి
వయసు: 14 సం॥
స్కూలు : జడ్.పి.ఎస్.ఎస్.
లక్ష్యం: మధర్ థెరిసాలా సేవ చేయడం
హాబీలు : ఆటలు ఆడడం, పాటలు పాడడం, టీవీ చూడడం, పేపరు చదవడం
చిరునామా : కె. సతీష్ గౌడ్, సన్నాఫ్: దేవేంద్ర, పాలకుర్తి, వరంగల్.

పేరు : ఎన్. ప్రవీణ్ రెడ్డి
చదువు:10వ తరగతి
వయసు: 15 సం॥
స్కూలు : విజ్ఞాన జ్యోతి హై స్కూల్, శాలిగౌరారం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు : పేపర్ చదవడం, టీవీ చూడడం, క్రికెట్ ఆడడం
చిరునామా : ఎన్. ప్రవీణ్ రెడ్డి, సన్నాఫ్: పుల్లారెడ్డి, అంబార్‌పేట, నల్లగొండ.

పేరు : పి. హేమంత్‌కుమార్ రెడ్డి
చదువు: 6వ తరగతి
స్కూలు : సిద్ధార్థ హై స్కూల్, వనస్థలిపురం, హైదరాబాద్.
లక్ష్యం: విద్యావేత్త కావడం
హాబీలు : చదవడం, టివీ చూడడం, పిల్లలతో ఆడుకోవడం
చిరునామా : పి. హేమంత్ కుమార్ రెడ్డి, ఇం.నెం. 9-4-సి417, సచివాలయంనగర్, హైదరాబాద్.

పేరు : వి. రవితేజ
చదువు: 5వ తరగతి
వయసు: 11సం॥
స్కూలు : శ్రీ విజ్ఞాన్ యు.పి స్కూల్
లక్ష్యం: మెకానికల్ ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, కంప్యూటర్, టీవీ చూడడం,
చిరునామా : వి. రవితేజ, సన్నాఫ్: సమర్పణ రావు, రోలుగుంట, విశాఖపట్నం.

పేరు : బి. శివరామకృష్ణ ప్రసాద్
చదువు: 5వ తరగతి
వయసు: 10 సం॥
స్కూలు : శ్రీ వాణి విద్యాలయం,యుపిఎస్, నంగునూరు
లక్ష్యం: కండక్టర్ కావడం
హాబీలు : పుస్తకాలు చదవడం, టీవీ చూడడం, క్రికెట్ ఆడడం
చిరునామా : బి. శివరామకృష్ణ ప్రసాద్, సన్నాఫ్: నర్సింహులు, నంగునూరు, మెదక్.

పేరు : బెదురు ఎల్లేష్
చదువు: 6వ తరగతి
వయసు: 11సం॥
స్కూలు : శ్రీవాణి విద్యాలయం యుపిఎస్, నంగునూరు
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు : పేపర్ చదవడం, టీవీ చూడడం
చిరునామా : బి. ఎల్లేష్, సన్నాఫ్: రాజిరెడ్డి, సిద్దన్నపేట, నంగునూరు, మెదక్.